జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 10 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 124 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాడ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ ఋతువు , సూర్యోదయం : 05:58 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నమీబియా పర్యటనలో మోడీ

**ఆ దేశ అత్యున్నత పురస్కారం ప్రదానం**

న్యూఢిల్లీ,జూలై 9(ప్రజాజ్యోతి): నమీబియా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని అందుకున్నారు. 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విట్షియా

మిగతా1 2లో..

## ఫలించిన సీఎం రేవంత్ అభ్యర్థన

**యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం**

న్యూఢిల్లీ,జూలై9(ప్రజాజ్యోతి): యూరియా కోటా పెంచాలని ఇటీవల ఢిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం

మిగతా 2లో..



# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా!?

- నీటి వాటాలపై మీరేం చేశారో.. మేమేం చేశామో తేలుద్దాం
- అసెంబ్లీ కాదంటే.. మీ ఫామ్ మౌజ్‌లో చర్చకు మేం రెడీ
- నిపుణులను కూడా పిలుద్దాం..వారి సమక్షంలో చర్చిద్దాం
- మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్

హైదరాబాద్,జూలై9(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే ..వారిని వంచించేలా కేసీఆర్ నీళ్ళు రాయలసీమకు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతిపిత అని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు కదా.. తెలంగాణలో ఆయనకట్టు- ఎందుకు తగ్గించారని ప్రశ్నించారు. నల్గొండకు కోతలు... రంగారెడ్డి కి నీళ్ళు ఇవ్వలేదన్నారు.. గోదావరి నీళ్ల రాయలసీమ తీసుకుపోతే తప్పులేదని అన్నారని చెప్పారు. పొద్దున్న క్లబ్.. రాత్రి ఐతే పబ్బుల్లో చర్చ చేయాలని చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.. కేసీఆర్.. మీ సుదీర్ఘ అనుభవం తీసుకుంటామని సీఎం పునరుద్ఘాటించారు. మీరు ఏ రోజు చెప్తే.. ఆ రోజు సభ పెడతామని.. స్పీకర్ అనుమతితో నిపుణులను పిలిచే వెసులు బాటు

మిగతా 2లో..



### జగన్‌తో కలిసి తెలంగాణకు మరణశాసనం

- ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు
- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్
- బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు
- పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

హైదరాబాద్,జూలై9(ప్రజాజ్యోతి): గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు

మిగతా 2లో..

# పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

### మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంట్‌బులిటీ
### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య



న్యూఢిల్లీ,జూలై9(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ పక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉ ంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు- చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉ ద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా

- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్,జూలై9(ప్రజాజ్యోతి): తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉ ద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తు పెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే

మిగతా 2లో..




# రోడ్లు నిర్మానుష్యం

- దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్
- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- సింగరేణిలో సమ్మెకు దిగిన కార్మికులు



న్యూఢిల్లీ,జూలై9(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి. ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉ ద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉ ద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి.

## భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష

- క్షమాభిక్ష తిరస్కరించిన అధ్యక్షుడు
- జూలై 16న ఉరిశిక్ష అమలుకు నిర్ణయం
- యెమెన్ జాతీయుడి హత్య కేసు..

న్యూఢిల్లీ,జూలై 9(ప్రజాజ్యోతి): యెమెన్ జాతీయుడి హత్య కేసులో ఉరిశిక్ష పడిన భారతీయ నర్సు నిమిషా ప్రియకు వచ్చే

మిగతా 2లో..

## ఏసీబీ వలలో మహిళా అధికారి

హైదరాబాద్,జూలై9(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఏసీబీ దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతోంది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారి చిక్కారు. పని మీద వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మాదాపూర్ సర్కిల్

మిగతా 2లో..

## నగరంలో మరో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు

### మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా దందా

హైదరాబాద్,జూలై9(ప్రజాజ్యోతి): భాగ్యనగరంలో ఈగల్ టీమ్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మరొక డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు. కొంపల్లిలోని మల్నాడు రెస్టారెంట్ కేంద్రంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు- గుర్తించారు. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య నేతృత్వంలో డ్రగ్ సరఫరా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రముఖ ఆస్పత్రిలోని కార్డియాలజీ డాక్టర్ ప్రసన్నకు కూడా డ్రగ్స్ సరఫరా చేసినట్లు వెల్లడించారు. భీమవరానికి చెందిన డాక్టర్ ప్రసన్న ఇప్పటివరకు 20 సార్లు డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. సూర్య ఫ్రెండ్ హర్ష ద్వారా డాక్టర్ ప్రసన్న డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు- విచారణలో తేలింది. 23 మంది వ్యాపారవేత్తలకు సూర్య డ్రగ్స్ సరఫరా చేశాడు. ప్రముఖ పబ్‌లకు వెళ్లి డ్రగ్స్ పార్టీ ఇచ్చినట్లు- గుర్తించారు. పబ్బుల్లో డ్రగ్స్ పార్టీ కోసం యజమానులు ప్రత్యేక ఏర్పాట్లు- చేస్తున్నారు. ప్రిజం పబ్, ఫామ్ పబ్, బర్డ్ బాక్స్ పబ్, బ్లాక్ 22 పబ్, వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్‌లో డ్రగ్స్ దందా నడుస్తున్నట్లు- కనుక్కున్నారు.

## గుజరాత్‌లో ఘోరప్రమాదం

- వంతెన కూలి నదిలో పడ్డ వాహనాలు
- 9మంది మృతి.. పలువురికి గాయాలు



అహ్మదాబాద్,జూలై9(ప్రజాజ్యోతి): గుజరాత్‌లో వడోదర జిల్లాలోని మహిసాగర్ నదిపై ఉ న్న 45 ఏళ్ల నాటి వంతెన కుప్పకూలడంతో తీవ్ర విషాదం నెలకొంది. ఈ వంతెన కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య తమ్మిదికి చేరినట్లు- అధికారులు తెలిపారు. బుధవారం ఉదయం వంతెన మధ్యలో ఒక భాగం కూలిపోయింది. వాహనాలు ప్రయాణిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో పలు వాహనాలు నదిలో పడిపోయాయి. ఈ సంఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని పద్రా పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన వాహనాల్లో రెండు ట్రక్కులు, రెండు వ్యాన్లు ఉన్నాయని తెలిపారు. సహాయక బృందాలు ఇప్పటివరకు 10 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చాయని.

మిగతా 2లో..

# సంపాదకీయం

## రైతు ఆత్మహత్యల నిరోధంలో నిర్లక్ష్యం !

ప్రభుత్వాలు గొప్పగా రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని, పంటపెట్టుబడులు అందిస్తున్నా మని, రుణమాఫీలు చేస్తున్నామని ప్రకటించుకుంటోంది. అలాగే నీటి తీరువా రద్దు, ఉచిత విద్యుత్ సౌకర్యాలుకూడా అందిస్తున్నామని చెబుతోంది. ఎన్నిచేసినా పంటలకు గిట్టుబాటు ధరలు రావడం లేదు. పండిన పంటల కొనుగోళ్లు సకాలంలో సజావుగా సాగడం లేదు. బీమా పథకాలు అందడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వాలు చర్చించడం లేదు. అందుకే దేశంలో మొత్తం ఆత్మహత్యల్లో 11 శాతం రైతులవే ఉంటున్నాయి. ఆత్మహత్యల రేటులో ప్రతి లక్షమంది జనాభాకు రైతులు 1.4 శాతం మంది ఆత్మహత్య చేసుకుంటున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అభివృద్ధిచెందిన రాష్ట్రాలైన దక్షిణాదిలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు ఉన్నాయి. పంటనష్టం,దివాళా, వ్యవసాయ సంబంధ సమస్యలు రైతు ఆత్మహత్యలకు ప్రధాన కారణాలని కేంద్రం విశ్లేషించింది. రైతుల ఆత్మహత్యలపై ప్రబుత్వాలు సీరియస్‌గా ఆలోచించడం లేదు. ఎందుకిలా జరుగుతుందో చర్చించడం లేదు. కూలీ రేట్లు అధికమవ్వడం, వాతావరణ దుష్పరి ణామాలు, ధరలు పెరుగుదల వంటివి కూడా కర్షకుల ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. పేద రైతులు ప్రధానంగా అప్పులపై ఆధారపడి వ్యవసాయం చేస్తారు. తక్కువ సమయంలోనే అప్పులు చెల్లించాల్సి ఉండటంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు.అధిక వడ్డీరేట్లు ఉండటం, మొదటి దఫా అప్పు చెల్లించక పోవడంతో రెండోదఫా నిరాకరించ డం, రైతులకు ఇవ్వాల్సిన రుణాలను ఇతర రంగాలకు మళ్లించడం వంటివి కూడా సమస్యలుగా మారుతు న్నాయి. రైతులకు కొంత మొత్తంలోనే రుణాలిచ్చిన బ్యాంకులు.. రుణమాఫీని కూడా క్రమశిక్షణా రాహిత్యం గా చూపుతున్నాయి. అది ఆర్థిక వ్యవస్థకు మంచిదికాదని ప్రభుత్వాలకే హితవు చెబుతున్నాయి. జీవన వ్యయం రోజురోజుకు పెరిగిపోతుండటంతో దాన్ని అందుకోలేని రైతు ఆత్మహత్యే శరణ్యం అనుకుం టున్నాడు. రైతులకు వచ్చే అరకొర ఆదాయంతో కనీస అవసరాలు తీర్చుకోలేక, ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు లభించక వ్యవసాయ వృత్తిలోనే కూరుకు పోవడంతో రైతు తీవ్ర మానసిక క్షోభతో ఆత్మహత్యకు పాల్పడుతున్నాడని అర్థం చేసుకోవచ్చు. అప్పు అనేది సామాజికంగా రైతును కుంగదీస్తుంది. తనకు వచ్చే ఆదాయంతో అప్పు తీర్చలేకపోతున్నాడు. దీనికి తోడు కుటుంబ ఖర్చులు పెరుగుతున్నాయి. గతంలో మాదిరిగా ఇంటిల్లిపాది వ్యవసాయ పనుల్లో పాలుపంచు కునే పరిస్థితులు ఇప్పుడు లేవు. దీంతో కుటుంబ సభ్యులను సంతృప్తి పరచలేక.. పరువు పోతోందనే ఆవేదనతో..నిస్సహాయ స్థితిలో రైతులు ఆత్మహత్యల కు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలు ఆగాలంటే.. పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడం చాలా కీలకం. రైతు హక్కులు కూడా మానవ హక్కులే. దానిపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. వ్యవస్థాగత రుణాలు కల్పించాలి. రైతులకు సరైన శిక్షణ ఇచ్చి లాభాలు పొందేటట్టు చేయాలి. సామాజికం గా పౌరులు, మీడియా, ఇతర స్వచ్ఛంద సంస్థలు రైతు సమస్యలను తీవ్రమైన, ముఖ్యమైన అంశంగా పరిగణించి ఆత్మహత్య నివారణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రైతులేని రాజ్యం నిలువదు. రైతుని కాపాడుకుంటేనే దేశం సస్యశ్యామలం అవుతుంది. అందుకే రైతుల ఆత్మహత్యలను నిరోధించి, రైతుకు ముఖ్యమైన స్థానం ఇచ్చి కాపాడాల్సిన అవసరం తక్షణావసరంగా గుర్తించాలి. మనదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో దాదాపు 83 కోట్ల మందికి పైగా ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 70 శాతం గ్రామీణ మహిళలు వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నారు. 1991లో వచ్చిన సంస్కరణల తర్వాత మూడు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కలు చెబుతున్నాయి. దేశంలో రోజుకు సగటున 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అంటే ప్రతి అరగంటకు ఒక రైతు చనిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయం అసంఘటిత రంగంలో ఉండటంతో పథకాలు కూడా లబ్ధిదారులకు సరిగా చేరడం లేదు. అందుకే తెలుగు రాష్ట్రాల్లో రైతులకు బాగానే చేయూత లభిస్తున్నా.. ఆశించిన ఫలితాలు రావడం లేదు. తెలంగాణలో, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలున్నాయి. ఏపీలోనూ అన్నదాతకు ఆర్థిక సాయం అందుతోంది. అయినా సరే రైతులు నిలదొక్కుకోలేకపోతున్నారు. వ్యవసాయం లో పేరుకుపోయిన సమస్యలు కర్షకుల్ని కుంగదీస్తున్నాయి. అందుకు కేవలం ఆర్థిక సాయంతో అన్నదాతకు భరోసా ఇవ్వడం కుదరదని చాలామంది నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. వ్యవసాయ దిగుబడుల విషయంలోనూ మన దేశం చాలా వెనుకబడి ఉంది. హరిత విప్లవం తర్వాత దిగుబడి పెరిగిన మాట నిజమే అయినా.. ఇతర దేశాలతో పోలిస్తే మన దగ్గర ఉత్పాదకత ఇంకా తక్కువ గానే ఉంది. ఇక పంటలు అమ్ముకోవడానికి రైతులు నానా యాతన పడుతున్నారు. మార్కెట్లల్లో తీవ్ర అవినీతి చోటు చేసుకుంటోంది. ప్రభుత్వాలు ఈ అవినీతిని కట్టడి చేయలేక చేతులెత్తేస్తున్నాయి. అందుకే ఏటా మద్దతు ధర ప్రకటిస్తున్న పంటలకు కూడా పూర్తిస్థాయి ఆ ధర దక్కడం లేదు. వ్యవసాయంలో మహిళలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. కాబట్టి వారి సంక్షేమానికి ప్రత్యేక పథకాలు రూపొందించాలి. రుణాలు, రుణ హామీలు, రుణ బదిలీలు, మాఫీలు అన్నింటికి చట్టబద్ధత కల్పించి ప్రభుత్వాలు, బ్యాంకులు జవాబుదారీగా వ్యవహరిం చాలి. ప్రధానంగా వ్యవసానుబంధ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. కోళ్లపెంపకం, పశువుల పెంపకం, కూరగాయల సాగను ప్రోత్సహించాలి. వీటికి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. రైతు సమస్యల పరిష్కారం లక్ష్యంగా 2004లో ప్రొఫెసర్ ఎంఎస్. స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ ఏర్పాటు చేశారు. పంటలకు మద్దతు ధరలపై శాస్త్రీయత ఉండాలనే అభిప్రాయం వచ్చింది. అనేక సూచనలు చేసింది. వాటిని ముందుగా అమలు చేయాలి. సుప్రీంకోర్టు రైతు ఆత్మహత్యల అంశాన్ని చాలా ప్రాధాన్యాంశంగా పరిగణించింది. రైతులు చనిపోయాక పరిహారం ఇచ్చి అదే పరిష్కారం అనుకోవడమే తప్పని సూత్రీకరించింది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని మళ్లీ వాటిని చెల్లించకలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దశాబ్దాల తరబడి రైతులు చనిపోతున్నా ఆత్మహత్యల వెనుక అసలైన సమస్యను పరిష్కరించే చర్యలు లేకపోవడంపై సుప్రీం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. అయితే సంక్షోభాల నివారణకు శాస్త్రీయ దృక్పథం అవసరం. అప్పుడే వ్యవసాయం పురోగమించ గలదు. ఆత్మహత్యలను నిరోధించగలం. ఉత్పత్తిని పెంచగలం. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగస్వామిని చేయగలం.

## భారతీయ నర్సు నిమిషాకు ఉరిశిక్ష

మొదటిపేజీ తరువాయి..



వారం జూలై 16న ఉరిశిక్ష అమలు చేయనున్నారు. గత సంవత్సరం, కేరళకు చెందిన నిమిషా ప్రియకు యెమెన్ అధ్యక్షుడు మరణశిక్షను ఆమోదించిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఈ విషయాన్ని నిశితంగా పరిశీలిస్తున్నామని, ఆమె కుటుంబ సభ్యులతో క్రమం తప్పకుండా సంప్రదింపులు జరుపుతున్నామని విదేశాంగ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.

## ఏసీబీ వలలో మహిళా అధికారి

మొదటిపేజీ తరువాయి..

డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్‌గా పని చేస్తోన్న సుధా ఓ కంపెనీకు సంబంధించిన జీఎస్టీ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ చేయడానికి వచ్చిన వ్యక్తిని రూ.8 వేలు లంచం డిమాండ్ చేసింది. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈ మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు హైదరాబాద్ నాంపల్లిలోని గగన్ విహార్‌లో సదరు వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా సుధాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం గగన్ విహార్‌లో తనిఖీలు చేశారు. నిందితురాలు సుధాపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇటీవల ఏసీబీకి చిక్కుతున్న వారిలో ఎక్కువగా మహిళా ఆఫీసర్లు ఉండటం గమనార్హం.

# నమ్మి ఓట్లేస్తే సీమకు నీళ్ల తరలిస్తారా!?

మొదటిపేజీ తరువాయి..





చేస్తామన్నారు. రాజకీయాల్లో ఎలా ఉన్నా.. నిపుణుల అభిప్రాయాలు కూడా సభ నుంచి ప్రజలకు తెలియాలన్నారు.. కేసీఆర్.. ఎప్పుడు అంటే అప్పుడు సభ పెడతామని పునరుద్ఘాటించారు. 9 ఏళ్లలో మీరు చేసిన నిర్ణయాలు.. ఏడాదిన్నర లో మేము చేసిన ప్రయత్నాలు సభలో చర్చ పెడదామన్నారు. మంచి వాతావరణంలో చర్చ చేద్దామని.. ఎవరి గౌరవానికి భంగం కలగకుండా చూసే బాధ్యత తనదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్...మీరు రండి. నిపుణులను పిలుస్తాం. మా డాక్యుమెంట్ సభలో పెడతాం. మీరు సూచన చేయండి.. అవసరం అనుకుంటే మార్చుకుంటాం. కేసీఆర్.. ప్రతిపక్ష నాయకుడు. ఆయన ఆరోగ్యం బాగుండాలి అని నేను కోరుకుంటున్న. ఆయన కొడుకు మాత్రం నేనున్న అంటారు. మీ కుటుంబ సభ్యుల లొల్లి ఉంటే కుల పెద్దల్లో.. ఇంటి పెద్దల్లో కూర్చొని మాట్లాడుకోండి. ఎర్రవల్లి ఫామ్ హౌస్ కి మా మంత్రులను పంపిస్తా. కేసీఆర్ ఆరోగ్యం సహకరించక పోతే కుర్చీలో కూర్చోండి. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాక్ అసెంబ్లీ పెడదాం. మంత్రులు వద్దు అంటే... నేనే వస్తా. క్లబ్బులు.. పబ్బులకు మేము దూరం. చదువుకునే రోజుల నుండి మేము దూరం. గంజాయి బ్యాచు లను అణచివేతకు మెమో వ్యవస్థ ఏర్పాటు చేశాం. ఐతే అసెంబ్లీ.. లేదంటే మండలి... కాదు కూడదు అంటే ఎర్రవెల్లి ఫార్మ్ హౌస్ కి వస్తా. కానీ పబ్బులకు రాను. ఎవరు పెరిగిన వాతావరణం... వాళ్ళను అటు- ఆలోచించేలా చేస్తుంది. మేము ఊర్లో పెరిగినం. హరీష్ రావు.. శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. ప్రజా భవన్...ప్రజలది. మేము వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడటం లేదు. పాత పది జిల్లాలలో ప్రజలకు వివరించేలా సమావేశాలు పెట్టండి. కడియం శ్రీహరి.. కేకే.. కోదండరాం లాంటి వాళ్ళు చర్చ చేయండి. ఏపీ సీఎం వరద జలాల తీసుకు పోతాం అంటున్నారు. మా నల్గొండ కు..రంగారెడ్డి కి వరద జలాల మేము తీసుకుపోతే మీకు ఏం నష్టం. వరద జలాల లెక్క తేల్చి వాడుకుందాం. మేము వాడుకున్నాకా వరద ఉందా..బురద ఉందా అని తెలుస్తుంది. కాళేశ్వరం కూలింది కాబట్టి మీకు వరద కనిపిస్తుంది. మీకు ఇన్ఫ్లుయెన్స్ ఉంది కదా అని మోడీ దగ్గరికి పోతా అంటే ఎలా? డైరెక్ట్ సుప్రీం కోర్టు కేసులు తీసుకోదు. మేము మా బాధ చెప్పుకుంటున్నాం. ఏది కాదన్నప్పుడు మా వ్యూహం మాకు ఉంటదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని -ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం.



సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు. శ్రీశైలం నుంచి ఏపీకి అక్రమంగా కృష్ణా జలాల తరలింపునకు పునాదులు పడ్డాయి. రాయలసీమ లిఫ్ట్ పూర్తయితే శ్రీశైలం, సాగర్ అవసరాలపై వినాశన ప్రభావం ఉంటు-ంది. నాగార్జునసాగర్ ఆయకట్టు- పూర్తిగా ఎడారిగా మారే ప్రమాదం ఉంది. 2020లో ఏపీకి మేలు చేసేలా కుట్ర పూరిత చర్యలు చేపట్టారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ-ని గత ప్రభుత్వం కుట్రపూరితంగా వాయిదా వేసింది. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్లు పూర్తయ్యాక అపెక్స్ కౌన్సిల్ భేటీ-కి హాజరయ్యారు. అపెక్స్ కౌన్సిల్ భేటీ- వాయిదా వేయక ముందే హాజరైతే బాగుండేది. రాయలసీమ టెండర్లపై కేంద్రం స్టే విధించేలా చర్యలు ఉండేవేమో. రాయలసీమ లిఫ్ట్ -టె-ండర్ల పక్రియ పూర్తికి గత ప్రభుత్వం సహకరించింది. 2019కి ముందే పాలమూరు పూర్తి చేసి ఉంటే రాష్ట్రానికి న్యాయం జరిగేదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

### హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు అరెస్ట్

హైదరాబాద్,జూలై9(ప్రజాజ్యోతి): ఎస్ఆర్‌హెచ్, హెచ్‌సీఏ వివాదంలో బిగ్ ట్విస్ట్ నెలకొంది. సీఐడీ హెచ్‌సీఏ ప్రెసిడెంట్‌తో పాటు మొత్తం బాడీని అదుపులోకి తీసుకుంది. గత ఐపీఎల్ మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్‌హెచ్ హెచ్‌సీఏ మధ్య టికెట్ల వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. మ్యాచ్ సందర్భంగా టికెట్స్ కేటాయించలేదని ఆరోపిస్తూ.. కార్పొరేట్ బాక్స్ కు తాళం వేసింది హెచ్‌సీఏ. ఈ ఘటనతో హైదరాబాద్ వదిలి పోతామని ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం వెల్లడించింది. ఈ ఘటనపై విజిలెన్స్ ఎంక్వయిరీకి ప్రభుత్వం ఆదేశించింది. హెచ్‌సీఏ ప్రెసిడెంట్, ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు- విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు- నిర్ధారణ అయ్యింది. ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం 10 శాతం టికెట్లను హెచ్‌సీఏకు ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు- కావాలని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్టు- విజిలెన్స్ నివేదికలో బట్టబయలైంది. ఫ్రీగా 10శాతం టికెట్లు- ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ తేల్చి చెప్పింది. ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు- ఇచ్చేందుకు ఎస్ఆర్‌హెచ్ ఒప్పుకుంది.

## ఫలించిన సీఎం రేవంత్ అభ్యర్థన

మొదటిపేజీ తరువాయి..

సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు. అలాగే, రాష్ట్రంలో యూరియా వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రియ సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగాయూరియా వాడకం కూడా అనర్థాలకు దారితీయగలదన్నారు.

## నమీబియా పర్యటనలో మోడీ

మొదటిపేజీ తరువాయి..

మిరాబిలిస్' పురస్కారాన్ని నమీబియా అధ్యక్షురాలు నెతుంబో నంది-ద్వైత్వా బుధవారం ప్రధాని మోదీకి అందజేశారు. ఈ అవార్డు అందుకున్న తొలి భారతీయ నేత మోడీ కావడం విశేషం. 2014లో అధికారం చేపట్టినప్పటి నుంచి మోదీకి ఇది 27వ అంతర్జాతీయ పురస్కారం. ఐదు దేశాల పర్యటనలో భాగంగా చివరిదైన నమీబియాలో ప్రధాని మోదీ ప్రస్తుతం పర్యటిస్తున్నారు. ప్రధాని హోదాలో ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఇదే మొదటిసారి. ఇక్కడ పర్యటిస్తున్న మూడో భారత ప్రధాని కూడా ఆయనే. ఈ క్రమంలోనే నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, ఇంధనం తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు ఇరుదేశాలు నాలుగు ఒప్పందాలపై సంతకం చేశాయి. ఈ నెల 2 నుంచి ప్రధాని మోదీ ఐదు దేశాల పర్యటన ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ దేశాల్లో పర్యటించారు. ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఆయా దేశాల నేతలతో చర్చలు జరిపారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా నిర్వహించిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నారు. ప్రస్తుత పర్యటనలో అర్జెంటీనా మినహా మిగతా నాలుగు దేశాల అత్యున్నత పురస్కారాలను అందుకోవడం విశేషం.

## గుజరాత్‌లో ఘోరప్రమాదం

మొదటిపేజీ తరువాయి..



నదిలో చిక్కుకున్న ఇతర వ్యక్తుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. స్థానిక ఈతగాళ్ళు, పడవలు, మున్సిపల్ కార్పొరేషన్ బృందం వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కఉఎ బృందాలు, ఇతర పరిపాలన, పోలీసు బృందాలు సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 9 మృతదేహాలను వెలికితీశాము. ఆరుగురు గాయపడ్డారు. వారికి వైద్య చికిత్స అందిస్తున్నారని వడోదర కలెక్టర్ అనిల్ ధమేలియా తెలిపారు.

# నేనూ కష్టపడి చదవి పైకి వచ్చా

మొదటిపేజీ తరువాయి..

అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు. విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.



**Form No. 2 Summons for Settlement of Issues (Order V Rules 3 & 5)**

**IN THE COURT OF THE V SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD**

**O.S No. 609 of 2025**

**Between:**
Mr. Bheemsen Kulkarni & 6 others
Plaintiff No. 2 to 7 Rep. by their GPA Holder ... **Plaintiffs**

**A N D**

1. Kankarla Nageshwar Rao
2. All Concerned ... **Defendant**

**To**
All Concerned
Whereas the plaintiff has instituted suit for declaration to declare the plaintiffs as legal heirs of Late Smt. Indira Bai. The said suit is coming for your appearance on this 7th day of August, 2025 at 10.30 hrs. If any person or persons are having any objections, submit their claims or objections if any on the said date and time failing which, the matter will be heard and determined set ex-parte.

**BY THE ORDER OF THE COURT**
**COUNSEL FOR PLAINTIFFS**

R.A. ACHUTHANAND
Advocate
H.No.1-1-651/7/1, Gandhi Nagar.
HYDERABAD 500 080 Tel: 27613027

# భైంసాలో గ్రీవెన్స్ డే

- ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 9, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 17 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు జిల్లా కేంద్రమైన నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలని ఎస్పీ తెలిపారు..

# లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఖానాపూర్‌లో కార్మికులు నిరసన, ర్యాలీ






**ఖానాపూర్ జూలై 9 (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను యధాతథంగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఖానాపూర్ మండల కేంద్రంలో ర్యాలీ ధర్నా నిర్వహించారు దేశవ్యాప్త సార్వత్రిక లేబర్ సమ్మెలో భాగంగా బుధవారం ఖానాపూర్‌లో మున్సిపల్‌తో పాటు తదితర కార్మిక కూలీలు సభలో పాల్గొన్నారు పని గంటల పెంపుతో కార్మికులపై అదనపు భారం పడుతుందన్నారు. దశాబ్దాల తరబడి పోరాడుతున్నా కార్మికులకు కనీస వేతనం అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టాలు ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండ నిర్లక్ష్యం చేస్తూ పెట్టుబడుదారులకు, కార్పొరేటర్ శక్తులకు మేలు చేసే విధంగా కార్మికులను శ్రమదోపిడి గురి చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే కార్మిక రంగాన్ని అభివృద్ధి పరిచేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెండారపు భూమన్న అభిషేక్ నాగరాజు తో పాటు పలువురు మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# (ఏఐటియుసి) కార్మికుల నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

1) నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి
2) కనీస వేతనం 26,000 ఇవ్వాలి
3) 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి
4) మున్సిపాల్ వర్కర్స్ స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె-ఏఐటియుసి
- బజార్ హత్నూర్ మండల సమితి డిమాండ్స్







**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి జూలై 9 :** బజార్ హాత్నూర్ మండల కేంద్రంలో కేంద్ర రాష్ట్ర సంఘాల పిలుపు మేరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు.కీర్తి రమణ. మండల కార్యదర్శి రవీందర్. ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో మండల్ తాసిల్దార్ శ్యామ్ సుందర్‌కు మెమోరన ఇవ్వడం జరిగింది. కార్మికుల డిమాండ్స్ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇప్పించాలి. అంగన్వాడి వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26,000 వేతనం ఇప్పించాలి. భవన నిర్మాణ కార్మికులకు. మేస్త్రీలకు 55 సంవత్సరాలు పైబడిన వారికి 5000 రూపాయలు పెన్షన్ ఇప్పించాలి. అసంఘటిత సంఘంలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వ సంస్థలలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులు అంగన్వాడీ కార్మికులు మున్సిపల్ కార్మికులు సివిల్ సప్లై హమాలీ కార్మికులు వివిధ రంగాలలో పనిచేస్తున్నటువంటి కార్మికులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి

- గోడప్రతుల ఆవిష్కరణ
- బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్



**ఖానాపూర్ జూలై 9(ప్రజాజ్యోతి) :** నిరుద్యోగ యువతీ యువకులకు మేలు చేసే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ టిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ అన్నారు పార్టీలకు అతీతంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని యువత వినియోగించుకొని ఉపాధి పొందాలని క్యాంపు కార్యాలయంలో డిజిటల్ మీడియా డైరెక్టర్ కొనతం దిలీప్ తో కలిసి జాబ్ మేళా గోడ పత్రులను ఆవిష్కరించారు ఈనెల 12 శనివారం స్థానిక ఏం కే ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని దేనికి 60 కంపెనీలకు చెందిన ఇంటర్వ్యూలు టాలెంట్ టెస్ట్ ఉంటుందని తెలిపారు దీనికి నియోజకవర్గం లోని యువజన సంఘాలు నిరుద్యోగ యువతీ యువకులను అధిక సంఖ్యలో పాల్గొనేలా చేసి వారి ఉపాధికి దోహదపడాలని జాన్సన్ నాయక్ కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల పట్టణ అధ్యక్షులు తాళ్లపల్లి రాజా గంగన్న గౌరీకర్ రాజు మాజీ జెడ్పిటిసి రాథోడ్ రాము నాయక్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్ ఐలయ్య సతీష్ రెడ్డి శ్రవణ్ సుమన్ కొక్కుల ప్రదీప్ మనోజ్ అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి






## పథకాల అమలులో పారదర్శకత అవసరం
## ఎంపీ గోడం నగేష్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 9, (ప్రజాజ్యోతి) :** కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు సమర్థవంతంగా అందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశా) సమావేశానికి ఎంపీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అవి పూర్తిస్థాయిలో పారదర్శకంగా అమలు చేయాలనీ స్పష్టం చేశారు. ఆర్టికల్ 275(1), సీసీడీపి (కంప్రహెన్సివ్ కన్జర్వేషన్ అండ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్), పీఎంసి (మిషన్ ఫర్ ప్రోటీన్ చెయిన్) వంటి పథకాల కింద జిల్లాకు వచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రతి కూలికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి అనుసంధానంగా జిల్లాలో చేపట్టిన రోడ్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు, అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించాలనీ, నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులు వేగంగా పూర్తిచేయాలనీ స్పష్టం చేశారు. అన్ని ఇంజినీరింగ్ శాఖలు, ఇతర సంబంధిత శాఖలతో సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అధికారులంతా ప్రతి పనిని స్వయంగా తనిఖీ చేసి, పనులన్నింటినీ పారదర్శకంగా, నాణ్యతతో పూర్తిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రణాళికాబద్ధంగా, సమగ్రంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి అమృత్ 2.0, పీఎం కిసాన్ సమ్మాన్ యోజన, పీఎం శ్రీ పథకాలకు గుణాత్మకంగా అమలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకానికి జిల్లాలో అరత కలిగిన రైతులందరికీ తప్పనిసరిగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, పథకానికి అరత కలిగిన ప్రతి రైతుకు లబ్ధి అందేలా వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువుల కొరత తలెత్తకూడదని, వ్యవసాయ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా శాఖలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని, విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే అన్ని రకాల రుణాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, విద్య, వైద్య, గిరిజన, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, మున్సిపల్, సంక్షేమ తదితర శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ పథకాల పురోగతిపై శాఖల వారీగా పథకాలు ఎలా అమలవుతున్నాయో సమీక్షించి, అధికారులకు ఎంపీ అవసరమైన సూచనలు చేశారు. పలువురు శాసనసభ్యులు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రజల వరకు సమర్థవంతంగా చేరేందుకు అమలు బాధ్యత అధికారులపై ఉన్నదని స్పష్టం చేశారు. అన్ని పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అమలయ్యేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి వంద రోజుల పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 926 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 201 కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో, 367 ప్రైవేట్ భవనాల్లో, 358 పాఠశాల భవనాల్లో అనుబంధంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. నూతనంగా 36 అంగన్వాడీ భవనాలు (ప్రతి మండలానికి 2 చొప్పున) నిర్మాణానికి అనుమతులు లభించాయని, ఇప్పటివరకు 20 భవన నిర్మాణాలు పూర్తి అయినాయని, మిగితా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాల్లో 600 మహిళా సంఘాలకు రూ.58 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 130 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, వాటిలో 36 భవనాలకు అనుమతులు మంజూరు అయినాయని తెలిపారు. ఇప్పటివరకు 10 భవనాల నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి 1 కోటి 13 లక్షల నిధులను ఖర్చుచేయడం జరిగిందని వివరించారు. అలాగే జిల్లాలో రూ.47 కోట్ల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. అమృత్ 2.0 పథకం కింద 3 నీటి ట్యాంకుల నిర్మాణానికి అనుమతులు లభించాయని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలల్లో బోధన నైపుణ్యాలు మెరుగుపరచడం కోసం 11 పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, 29 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు తెలిపారు. అభివృద్ధిని కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్ అలాగే అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అవసరాల కోసం కేంద్రం యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి



**లక్ష్మణ చాంద, జూలై 9 (ప్రజా జ్యోతి) :** రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఎరువుల కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతుండడంతో కేంద్రం యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తాజా మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఓస రాజేశ్వర్ అన్నారు. బుధవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి రావలసిన యూరియా కోత విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇకనైనా కేంద్రం చర్యలు తీసుకొని 1615 మెట్రిక్ టన్నుల యూరియా 252 మెట్రిక్ టన్నుల డిఏపి 371 మెట్రిక్ టన్నుల 20:2:13 ఎరువుల అవసరం ఉందని రైతులకు సరిపడే నిల్వలను ఉంచేలా కేంద్రం కృషి చేయాలని వారు కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో అవగాహన సదస్సు



**లక్ష్మణ చాంద, జులై 9 (ప్రజా జ్యోతి) :** మండలంలోని వడ్యాల్ గ్రామపంచాయతీలో బుధవారం రోజున ఎంపీడీవో రాథోడ్ రాధ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులతో మాట్లాడి అవగాహన కల్పించారు. బేస్మెంట్ లెవల్ పూర్తయిన లబ్ధిదారులకు బేస్మెంట్ కొలతలు తీసుకొని నిధుల కొరకు ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీసుల సత్వర స్పందన పోగొట్టుకున్న 2లక్షల 48వెలు

- నగదు బాధితునికి అందజేసిన జిల్లా ఎస్పీ డా: జి.జానకి షర్మిల



**నిర్మల్ ప్రతినిధి జులై 9( ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఉదయం ఓ వ్యక్తి బైక్ నడుపుతూ ఫోన్‌లో మాట్లాడుతుండగా తన బైక్ పౌచ్ నుంచి ప్యాక్ చేసినా రూపాయలు2లక్షల 48,వెల నగదు రోడ్డుపై జారిపడింది. ఈ దృశ్యాన్ని గమనించిన విజయ్ కుమార్ అనే వ్యక్తి వాహనదారున్ని పలుమార్లు పిలిచినప్పటికీ అతడు పట్టించుకోకుండా వెళ్లిపోయాడు. దీంతో నిజాయితీతో స్పందించిన విజయ్ కుమార్ ఆ నగదును స్వాధీనం చేసుకుని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిలని కలిసి నగదును అప్పగించారు. ఉండగా డబ్బులు బైక్ నుండి జారా విడిచుకున్నా వ్యక్తి ఇంటికి చేరుకున్నకా తన నగదు కోల్పోయిన విషయాన్ని గ్రహించి వెంటనే పోలీసులను సంప్రదించాడు. దీనిపై ఎస్పీ తక్షణమే ఆదేశాలు జారీ చేసి, సాంకేతిక ఆధారాలతో కూడిన విచారణ జరిపి, అసలైన బాధితుడిని గుర్తించి నగదు అప్పగించేందుకు చర్యలు చేపట్టారు. నిర్మల్ పోలీసులు ఆధారాలు సేకరించి బాధితున్ని ధృవీకరించి, ఈ బుధవారం జిల్లా ఎస్పీ డా:జి.జానకి షర్మిల చేతుల మీదుగా నగదును బాధితునికి అప్పగించారు. ఇంత తక్కువ సమయంలో కోల్పోయిన డబ్బును తిరిగి అప్పగించినందుకు,బాధితుడు జిల్లా ఎస్పీ కి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే మరో పోరాటం తప్పదు

- రాజేందర్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు




**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 09 ప్రజాజ్యోతి :** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ రాస్తారోక్ సంధర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కార్మిక హక్కులు హరించబడతాయి రోజు వారి కూలీ పెంపుదలకు కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి బలహీనపడుతుంది ఉద్యోగ భద్రత ఉపాధికి గ్యారంటీ లేకుండా పోతుంది.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 282 తీసుకొచ్చింది కార్మికుల పని గంటలు పెంచే జీవోను తక్షణమే వెనక్కి తీసుకోవాలి బానిసత్వంలోకి నెట్టే లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా కార్యదర్శి దినకర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తీక్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బొగే ఉపేందర్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ టి ఏ జి ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలాశ్రీ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి నంది పద్మ వనిత రాజేశ్వరి ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప సునీల్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్ ఐకెపి వివో ఏ సంఘం జిల్లా అధ్యక్షులు బుద్ద మధ్యాహ్న భోజనం యూనియన్ జిల్లా కార్యదర్శి మాయ్య మాట్ల రాజు సమ్మయ్య నవీన మరియు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు







# రాష్ట్ర పదవి పొందిన మదిరే సత్యనారాయణకు కుల సంఘాల(వి డి సి) ఘన సన్మానం



**ఖానాపూర్ జూలై 9(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణానికి చెందిన మధుర సత్యనారాయణకు రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల పదవి పొందారు దీనికి ఖానాపూర్ లో గల వి డి సి ఆధ్వర్యంలో పలుకుల సంఘాలు ఘనంగా సత్యనారాయణ ను సన్మానించారు భవిష్యత్తులో మరిన్ని పదవులు పొంది కుల సంఘాలకు పేలు చేయాలని విడిసి అధ్యక్షులు బిసి రాజన్న దేవతి రాజేశ్వర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ సంఘాల నాయకులు ఆకుల శ్రీనివాస్ కొత్తపల్లి సురేష్ కుమార్ సంజీవరావు అశోక్ రావు అంకం మహేందర్ మహేందర్ రావు కరిపే శ్రీనివాస్ కటిక శ్రీనివాస్ లింగన్న భీమన్న దాసరి రాజన్న కాశిరామ్ బాబన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 09 (ప్రజా జ్యోతి):** ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తాలో ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్ కుమార్ స్వామి వివేకానంద, భారతమాత చిత్రపటాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గత 76 ఏళ్లుగా ఎన్నో విద్యారంగ సమస్యల పట్ల పోరాటం చేస్తూ వస్తున్నదని కళాశాలలో మౌలిక వసతులు కావొచ్చు, ఫీజు రీయింబర్స్, హాస్టల్స్ సమస్యలు ఆకాడమిక్ సమస్యలు ఇలా విద్యార్థుల భవిష్యత్ కోసం అనునిత్యం కృషి చేస్తున్నదని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ప్రారంభమైన పరిషత్ నేడు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశ నలుమూలలా విస్తరిస్తూ 60 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద విద్యార్థి సంస్థగా విరాజిల్లుతోందని తెలిపారు. గడిచిన 76 సంవత్సరాల్లో ఎన్నో అటుపోట్లను అధిగమిస్తూ మరెన్నో విజయాలను చూసిందని అనేక రకాల రంగాలలో విద్యార్థులకు లీడర్షిప్ క్వాలిటీస్ అందిస్తూనే దేశవ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి పరిషత్ పెద్దన్న పాత్ర పోషించిందని రాష్ట్ర సాధనకు అనేక వినూత్న కార్యక్రమాలు చేసి విద్యార్థి లోకాన్ని, యావత్ తెలంగాణ సమాజాన్ని నిస్వార్థంగా ఉద్యమం వైపు నడిపించిన ఘన చరిత్ర ఏబీవీపీ సొంతమని గుర్తు చేశారు. కరోనా కారణంగా దేశమంతా ఇండ్లకే పరితమైన పరిస్థితులలో ఏబీవీపీ దేశవ్యాప్తంగా ముందుండి ప్రాణాల ను సైతం లెక్కచేయక సమాజసేవ వారియర్ లుగా పనిచేసిన విషయాన్ని దేశం గుర్తించిందన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఏబీవీపీ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వినూత్నకార్యక్రమాలు నిర్వహించనుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర ఉపాధ్యక్షుడు నిఖిల్ సంయుక్త కార్యదర్శి వినయ్,రాహుల్, మహేందర్,నాని,అరవింద్, అనిల్,సాయి ప్రకాశ్, బాలరాజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రాత్రి మూడు ఆలయాలలో చోరీ

– భయభ్రాంతులకు గురవుతున్న కాలనీల ప్రజలు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 09 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ దొంగుల ఆంజనేయస్వామి,శ్రీ జములమ్మ, శ్రీ నాగరేశ్వర స్వామి మూడు దేవాలయాలలో అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ఆలయ తాళాలను హుండీలను పగలకొట్టి మొత్తం మూడు హుండీలలో ఉన్న 45,000 నగదుతో పాటు 10 తులాల వెండి దీపాంతలతో పాటు చిన్న చిన్న దేవదామూర్తులకు అలంకరణ చేసేటటువంటి వెండి వస్తువులతో కలిపి 15 తులాల వెండి 5 కిలోల జములమ్మ ఉత్సవ పంచలోహ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు దొంగిలించికెళ్లారు. దొంగతనం జరిగినట్లు గుర్తించిన స్థానికులు ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేయడంతో వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ సిబ్బందితో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి హుటాహుటిన ఆలయాల వద్దకు చేరుకుని ఆలయాల పరిసరాలను పరిశీలించారు. ఇదిలా ఉంటే ఒక రాత్రి మూడు ఆలయాలలో చోరీ జరగడంతో మారుతి నగర్, యాదవ నగర్, కేశవ నగర్, చెన్నకేశవ నగర్, నేతాజీ నగర్ కాలనీల ప్రజలు గతంలో 8 సంవత్సరాల క్రితం ఇలానే వరుసగా ఇళ్లల్లో జరిగినటువంటి దొంగతనాలను గుర్తుచేసుకొని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏది ఏమైనా అప్పటికి కూడా మక్తల్ పట్టణంలో చివరలో ఉన్న ఈ కాలనీలలో రాత్రి వేళల్లో పోలీసులు గస్తీ నిర్వహించాలని కోరారు. అసలే మక్తల్ నియోజకవర్గం కర్ణాటక సరిహద్దులో ఉన్నందున ఇతర రాష్ట్రాల నుండి అపరిచిత వ్యక్తులు పట్టణంలోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంటుంది కాబట్టి పోలీసు అధికారులు పోలీస్ సిబ్బందితో గస్తీలు ప్రజలు అంటున్నారు. ఇట్టి సంఘటనపై ఆలయాల కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.

## 4 లేబర్ కోడ్‌లను రద్దు పరచాలి

– కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలి – సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి వెంకట్రాంరెడ్డి





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 09 (ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెలో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అలాగే తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు పాల్గొని కార్మిక భారీ ప్రదర్శను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివో ఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామ్ రెడ్డి పాటలు పాడి కార్మికులకు ఉత్సాహాన్ని కల్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల శ్రమను దోచి పెట్టు బడుదారుల లాభాలు పెంచే విధానాలకు కేంద్ర ప్రభుత్వం తెరతీసిందని ఫలితంగా కార్మికులు శ్రమ చేయలేక ఉద్యోగాలు కోల్పోవడం లేదా ఆరోగ్యాలు దెబ్బతిని చనిపోయే ఘటనలు కూడా మున్ముందు జరిగే అవకాశం ఉందని పని ఒత్తిడి కారణంగా ఇప్పటికే చాలామంది చనిపోతున్న నేపథ్యంలో ఈ లేబర్ కోడ్ లు పూర్తిస్థాయిలో అమలయితే కార్మిక వర్గం పూర్తి వెట్టిచాకిరీ లోకి వెళుతుందని అన్నారు. ఈ సమ్మె సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు మాట్లాడుతూ కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారా కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్ లను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల గారు, ప్రాజెక్టు నాయకురాలు డి. విజయలక్ష్మి గారు, ఎం జయమ్మ, లక్ష్మి, రామేశ్వరి, శ్రీలత, ఎన్. భాగ్యలక్ష్మి, రాధిక ఆశా వర్కర్స్ యూనియన్ పి హెచ్ సి అధ్యక్షులు గోవిందమ్మ,కార్యదర్శి అమీనా, యశోద, ఇందిరా,స్వప్న మున్సిపల్ యూనియన్ నాయకులు కర్రెం కృష్ణ,జాకీర్ ఆర్పి నాయకులు ఎన్. జ్యోతి,రాజేశ్వరి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శివ,ఎల్లప్ప రైతు సంఘం మండల నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ నియోజకవర్గ ప్రజలకు చేరువైతున్న జనసేన పార్టీ

– మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 09 (ప్రజా జ్యోతి):** బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో తెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాలలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి జనసేన పార్టీ యొక్క సిద్ధాంతాలను, ఆశయాలను గ్రామాల ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ బి.శివ,బి.ఆనంద్, ఎల్.సురేష్, కె ఆనంద్, ఎమ్ అనిల్, ఎల్ బసవరాజ్, బి.రవి,ఎల్.అంజి, బి.పరుశురాం ఎం.మల్లేష్, తాయప్ప పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ జనసేన పార్టీ తెలంగాణలో కూడా బలంగా ముందుకు వెళ్తుంది మన వంతుగా పవన్ కళ్యాణ్ కోసం ఆయన రాష్ట్రం కోసం దేశం కోసం పడుతున్న తపన ఆయన కష్టపడుతున్న కష్టానికి మన వంతుగా కృషిచేసి నవ సమాజ నిర్మాణం కోసం పని చేయాలని అభిమాని గా ఉండడం కాదు కార్యకర్తగా మారి పార్టీ కోసం పని చేయాలని రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ అభిమానులు విద్యావంతులు యువకులు మహిళలు పార్టీ లకు అతీతంగా యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీ వైపు చూస్తుంది జనసేన పార్టీ యువతకి సరికొత్త ఆయుధంగా మారనుంది ఇప్పుడు ఉన్న యువతకి ఇది ఒక మంచి అవకాశంలా భావించి ఇంకా చాలా మంది పార్టీ లోకి రావాలని డాక్టర్ మణికంఠ గౌడ్ పిలుపునిచ్చారు. కొత్తపల్లి గ్రామ యువకులు పార్టీ ఎదుగుదల కోసం ఎలావెల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు, లోకపల్లి భీమేష్, శివ ప్రసాద్, భీమషేన టేకులపల్లి, యాదగిరి వెంకటరెడ్డి, శ్రీను, టప్ప పవన్, కె పరుశురాం, అంజప్ప గౌడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో గద్వాల ఎల్, ఐసి బ్రాంచ్ ఉద్యోగస్తులు

– నేషనల్ పెన్షన్ రద్దు చేయాలి – 1995 స్కీంను వర్తింప చేయాలి



**గద్వాల(ప్రజా జ్యోతి) జులై 09:** దేశవ్యాప్తంగా సర్వత్రిక సమ్మె భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా లో గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఉద్యోగస్తులు సమ్మెలో పాల్గొనడం జరిగింది,గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ రంగాల ఐక్య సంఘటన సంఘటనలో ప్రధాన డిమాండ్లను ఒక్కరోజు సమ్మె ద్వారా ప్రస్తావించబడినది. ప్రభుత్వ రంగ బ్యాంకులను ఇన్సూరెన్స్ కంపెనీలను బలోపేతం చేయాలి.బ్యాంకు గ్రామీణ బ్యాంకు ఇన్సూరెన్స్ రంగా ప్రైవేటీకరణ వంటి ఆలోచనలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలి. ఇన్సూరెన్స్ వ్యాపారంలో 100% ఎఫ్డిఐ లను తీసుకువచ్చే ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం వేగవంతం చేసింది వాటిని వెంటనే విరమించుకోవాలి. ప్రభుత్వ రంగ సాధారణ భీమా కంపెనీలను విలీనం చేసి వాటిని బలోపేతం చేయాలి తగినంత పర్మనెంట్ ఉద్యోగ నియామకాలు బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ రంగాలలో చేపట్టాలి. టెంపరరీ ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.నేషనల్ పెన్షన్ స్కీంరద్దు చేసి అందరికీ 1995 పెన్షన్ స్కీం వర్తింపజేయాలి జీవో నెంబర్ 57 ప్రకారం 1996 నోటిఫికేషన్ ద్వారా ఎల్ఐసి లో నియామకాలు పొందిన వారందరికీ పాత పెన్షన్ను వెంటనే అమలు చేయాలి.ఖాతాదారుల సేవల మీద చార్జీలు తగ్గించాలి ఇన్సూరెన్స్ పాలసీల మీద జీఎస్టీని రద్దుచేసి పాలసీదారులకు మేలు చేయాలని రంగారావు కోరారు.ఉద్యోగ కార్మిక లేబర్ కోడ్లను వెంటనే విరమించుకోవాలి. ట్రేడ్ యూనియన్ హక్కులను కాపాడుతూ కేంద్రం తిలోదకాలు ఇచ్చిన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశము క్రమం తప్పకుండా నిర్వహించాలి.వీటితోపాటు ప్రజలందరికీ సమగ్ర సాంఘిక సంక్షేమ పథకాన్ని అమలుపరచాలి కనీస వేతనాన్ని 26,000గా ప్రకటించాలి మరియు కార్మిక సంఘాలకు గుర్తింపునిచ్చి ద్వైపాక్షిక చర్చలకు అవకాశాన్ని కల్పించాలని తదితర అంశాలను ఈ సమ్మె ద్వారా ప్రస్తావించడం జరిగినది,ఈకార్యక్రమంలో జిల్లా ఎల్ఐసి ఆధ్వర్యంలో ఐసిఇయు ప్రెసిడెంట్ డి,సూరజ్,వైస్ ప్రెసిడెంట్ శివశంకర్, రాఘవేంద్ర,మల్లికార్జున్, రంగయ్య,ప్రవీణ్ కుమార్, చైతన్య,నర్సింగ్,మనీష్, సుదర్శన్ శెట్టి,శైలేష్,పద్మ, తదితరులు పాల్గొనడం జరిగింది

## చెట్లు సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు

– ప్రతి మానవుడు విరివిగా పెంచాలి – వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, జులై 9 (ప్రజా జ్యోతి):** మానవాళికి ప్రాణ వాయువునిచ్చి మనుగడనిచ్చే చెట్లను ప్రతి మానవుడు విరివిగా పెంచాలని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ఇకో పార్కులో చెట్లు నాటే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇంచార్జి విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డి.ఎఫ్.ఓ సత్యనారాయణతో కలిసి శాసన సభ్యులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏది ఉన్నా లేకున్నా సమస్త మానవాళి జీవనానికి ప్రాణ వాయువు అవసరం ఉంటుందని అలాంటి ప్రాణ వాయువును ఇచ్చే చెట్లను విరివిగా నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. పర్యావరణం సమతుల్యంగా ఉండటానికి 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని, కానీ వనపర్తి జిల్లాలో 18-19 శాతం మాత్రమే ఉందని దీనిని 33 శాతానికి పెంచడానికి జిల్లాలోని ప్రజలందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. జిల్లాలోని ప్రతి విద్యార్థి, యువత తమ ఇళ్లలో, పొలాల్లో ఎక్కడ స్థలం ఉంటే అక్కడ చెట్లు నాటాలని ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఇళ్ల వాకిలిలో మొత్తం బండలు, కాంక్రీట్ వేసుకోకుండా కొంత స్థలం మొక్కలు నాటేందుకు ఉంచుకోవాలని సూచించారు. ఇళ్లలో పెళ్లి అయిన, పుట్టిన రోజు జరుపుకున్న మరే ఇతర శుభ కార్యక్రమాలు జరుపున్న ఆరోజుకు గుర్తుగా మొక్కలు నాటడం మరచిపోవద్దని తెలియజేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ (వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ ) విజయేంద్ర బోయి మాట్లాడుతూ రాష్ట్రంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ సమతుల్యతను పాటించేందుకు వన మహోత్సవం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై మొక్కలు నాటాలని జిల్లా ప్రజలను సూచించారు. వృక్షో రక్షిత – రక్షితః అనే నానుడి ప్రకారం చెట్లను మనం కాపాడితే మనలను చెట్లు కాపాడతాయని కలెక్టర్ అన్నారు. వనపర్తి జిల్లాలో ఈ సంవత్సరం 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ఆయా ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు, విద్యార్థులు అందరూ ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ మొక్కలు నాటాలని తెలియజేశారు. ప్రతి ఇంటి ముందు, పొలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి పాఠశాల, కళాశాల, ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు, విద్యార్థులు, అటవీ శాఖ సిబ్బంది అందరూ పాల్గొని తల ఒక మొక్కను నాటారు.

## మీ తలరాత మారుస్తా: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

– 3.10 కోట్ల రూపాయలతో ఒకేషనల్ జూనియర్ కాలేజ్ భవన నిర్మాణానికి భూమి పూజ

– 2 కోట్ల రూపాయలతో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

– ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలు










**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 9:** మీ తలరాత మార్చి మిమ్మల్ని ఉన్నత శిఖరాలకు చేరుస్తామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి బుధవారం నాడు అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి 2 కోట్ల రూపాయలతో 3.10 కోట్ల రూపాయల తో నిర్మించనున్న ఒకేషనల్ జూనియర్ కాలేజ్ భవన నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమం.అనంతరం ఆయన మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ రెండు సంవత్సరాలు కష్టపడితే భవిష్యత్తు బాగుంటుందని టైపాస్ చేస్తే జీవితం టైంపాస్ అవుతుంది అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని ఆయన ప్రతి వారం విద్య పైన సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు.వారి ఆశీస్సుల తోనే బాసర ఐఐఐటి కళాశాలను మన మహబూబ్ నగర్ కు రావడం జరిగిందని తెలిపారు.ఎన్నో అద్భుతమైన అవకాశాలు వస్తున్నాయని మీకు కావాల్సిన అన్ని సౌకర్యాలు వసతులు కల్పించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన అన్నారు.గతంలో మన తెలంగాణ రాష్ట్రం విద్యలో దేశంలో 36 వ స్థానంలో ఉండేదని కేవలం ఒక్క సంవత్సరంలోనే 26 వ స్థానానికి తెలంగాణ రాష్ట్రం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రానున్న రెండు మూడు సంవత్సరాల్లో 5 వ స్థానంలో తెలంగాణ రాష్ట్రం ఉండాలని మనందరి కృషితోనే అది సాధ్యం అవుతుంది అని ఆయన తెలిపారు.రాబోయే రోజుల్లో ఉమ్మడి జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే మన ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఒకేషనల్ జూనియర్ కళాశాల మొదటి స్థానంలో ఉండాలని మొన్నటి వరకు ఒక లెక్క ఇప్పటినుండి ఒక లెక్క అన్నారు.ఎలాంటి సౌకర్యాలు కావాలన్నా ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గత సంవత్సరం ఎప్సెట్ లో 114 మంది విద్యార్థులకు ఉచితంగా ఇంజనీరింగ్ ఫార్మసీ అగ్రికల్చర్ లో సీట్లు సాధించారని ఈ సంవత్సరం ఈ సంఖ్య మరింత గణనీయంగా పెరగాలని ప్రొఫెషనల్ కోర్సులలో ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎవరైనా ఇక్కడ ఇచ్చే ఎప్సెట్ శిక్షణ లో చేరి ఉచితంగా శిక్షణ పొందవచ్చు అని ఆయన తెలిపారు.ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యను అందిస్తున్నామన్నారు. అంతకుముందు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి ప్రగతి నివేదిక ఇస్తూ ఎమ్మెల్యే ఇచ్చిన ప్రోత్సాహంతో ఎప్సెట్ శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని అద్భుతమైన ఫలితాలు సాధించామని దాని ఫలితంగా ఈ సంవత్సరం 700 మంది విద్యార్థులు నూతనంగా కళాశాలలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొందారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ రాజేందర్ రెడ్డి గట్టు వెంకట్ రెడ్డి సతీష్ రెడ్డి భీం రెడ్డి డా.జహంగీర్ అలీ ఇంటర్మీడియట్ విద్యాధికారి కౌసర్ జహాన్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ భగవాణి నర్సింహులు. నర్సింహారెడ్డి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శివకుమార్‌కి డాక్టరేట్



**హసన్ పర్తి, జులై-09(ప్రజాజ్యోతి) :** వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ)లో కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ ఏఐఎంఎల్ విభాగంలో (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్-సిఎస్ ఎం) అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కక్కెర్ల శివకుమార్ హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ డిగ్రీని పొందారని ప్రిన్సిపాల్ ప్రకటించారు. ఈ సందర్భంగా కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి మాట్లాడుతూ కె.శివకుమార్ తన పిహెచ్‌డి థీసిస్‌ను "ఫండస్ ఇమేజ్ సెగ్మెంటేషన్ అండ్ క్లాసిఫికేషన్ ఫర్ డయాగ్నోసిస్ అఫ్ డయాబెటిక్ రెటినోపతి యూజింగ్ డీప్ న్యూరల్ నెట్‌వర్క్స్" అనే అత్యాధునిక సాంకేతిక అంశంపై సమర్పించారని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని సిఎస్ఇ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి.సంధ్య పర్యవేక్షణలో ఆయన తన పరిశోధనని విజయ వంతంగా పూర్తి చేశారు అని తెలిపారు. శివకుమార్ రెటీనా ఫండస్ చిత్రాలను ఉపయోగించి డయాబెటిక్ రెటినోపతి (డిఆర్) యొక్క విభజన మరియు వర్గీకరణ కోసం సమగ్రమైన లోతైన అభ్యాస చట్రాన్ని అభివృద్ధి చేశారు. అతని పరిశోధన డిఆర్- ప్రభావిత ప్రాంతాలను ఖచ్చితంగా గుర్తించడం, వర్గీకరించడం, పరిమాణం, ఆకారం మరియు రూపంలో డిసీజ్ వైవిధ్యానికి సంబంధించిన సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి పెడుతుంది. ఈ ప్రతిపాదిత పద్ధతి కఠినమైన మరియు మృదువైన ఎక్సుడేట్‌లు మరియు రక్తస్రావం వంటి అసాధారణతలను గుర్తించడాన్ని ప్రదర్శించింది. అంతే కాకుండా బలమైన విభజన మరియు వర్గీకరణ పద్ధతులను సమగ్రపరచడం ద్వారా, అతని పని ప్రారంభ మరియు నమ్మదగిన ప్రస్తుత పరిశోధన రంగంలో డిఆర్ నిర్ధారణకు గణనీయంగా దోహదపడుతుంది. ఇది ప్రభావవంతమైన అక్యురేట్ క్లినికల్ నిర్ణయం తీసుకోవడానికి మద్దతు ఇస్తుంది. అతను ప్రసిద్ధ జాతీయ మరియు అంతర్జాతీయ పత్రికలలో మూడు సాంకేతిక పరిశోధన పత్రాలను కూడా ప్రచురించారు అని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి గారు, హుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే & కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ గారు & ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి గారు; ప్రస్తుత పరిశోధన రంగంలో మరింత అన్వయించ దగిన సమాజానికి అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & డీప్ లెర్నింగ్ పరిశోధనలు చేసినందుకు కె.శివ కుమార్ నీ శుభాకాక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, డీన్ అకడమిక్‌అఫైర్స్, ప్రొఫెసర్, కె.వేణు మాధవ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్, పి.రమేష్ రెడ్డి, ప్రొఫెసర్ & సిఎస్ ఎంవి భాగాధిపతి, సూర నర్సింహ రెడ్డి, అందరూ డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ & పి.ఆర్.ఓ. డాక్టర్ డి.ప్రభాకరా చారి, ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా పిహెచ్‌డి నీ పొందడం పట్ల శివ కుమార్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

- పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం
- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే






**ఆత్మకూరు, జులై 09 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అమలు జరుగుతున్నదని, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆత్మకూర్, దామెర మండలాలకు చెందిన అరుహైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 4,030 మందికి 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేశామన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా 1994 మందికి 6 కోట్ల 39 లక్షల 33 వేల రూపాయలను అందించామన్నారు.

పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అన్నారు. అభివృద్ధి సంక్షేమమే ప్రథమ బాధ్యతగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమం ప్రకటనలకే పరిమిత మైనదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా, ప్రాధాన్యత క్రమంలో నెరవేరు స్తున్నామని అన్నారు. పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిది, ఇందిరమ్మ ఇల్లు తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మోటిక్స్ చార్జీలు పెంచామని, సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు చికెన్ నాలుగు సార్లు పెడుతున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, రైతు కూలీలకు రైతు భరోసా, సన్న వడ్లకు 500 బోనస్, రేషన్ కార్డులు, అరుహైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, తదితర సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల లబ్ధిదారులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పశువుల పండుగ 'సీత్లా'

- ఆషాడమాసంలో గిరిజనుల ప్రత్యేక పూజలు
- చల్లగా చూడాలని మొక్కులు



**పర్వతగిరి, జులై 09 (ప్రజాజ్యోతి) :** ప్రాచీన కాలంలో లంబాడీ గిరిజనులు సంచార జీవనం చేసేవారు. సంచార జీవనంలో భాగంగా పశువులను సైతం వీరి వెంట తీసుకుని వెళ్లేవారు. ఈ క్రమంలో పశువులు గాలికుంటు, ఇతర రోగాలబారీన పడి మృతి చెందేవి. కాగా రోగాలు రాకుండా పశువులను కాపాడమని గిరిజనులు సీత్లాభవానికి పూజించే వారు.

**సీత్లా పండుగ నేపథ్యం :** లంబాడీ గిరిజనులు పశువులను ఆధారంగా చేసుకుని జీవించేవారు. ఈ క్రమంలో తండా పెద్ద (నాయక్) కలలో సీత్లామాత ప్రత్యక్షమై నన్ను ప్రతిష్టించి, పూజిస్తే పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా కాపాడుతానని వాగ్దానం చేస్తుంది. దివి నుంచి భువికి దిగివచ్చిన మేరమా, తోళ్జా, మంత్రళ్, కంకాళి, హీంగ్లా, ద్వాళంగర్ దేవతల్లో చిన్నది సీత్లాభవాని. ఏడుగురు అక్కచెల్లెళ్లకు ఒక తమ్ముడు (లుంక్డియా). ప్రతి ఏటా సీత్లాపండుగ సందర్భంగా లంబాడీ గిరిజనులు దేవతలను పూజించి, పశు సంపదను కాపాడమని పూజిస్తారు. అయితే ఏడుగురు అక్కచెల్లెళ్లలో ఆరుగురిని తమ తమ ఇళ్లలో పూజిస్తారు. కానీ దీనికి భిన్నంగా సీత్లామాతను అడవిలో ప్రతిష్ఠ చేసి పూజ చేస్తారు. పశువుల మందను అడవిలో మేపేందుకు తీసుకెళ్ళి దారి తెలియక లుంక్డియాతో సహా అక్కడే మాయమై, రాయిగా మారిందని పెద్దలు అంటారు.

**పండుగ ఎప్పుడు జరుపుకుంటారు :** వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందు సీత్లాపండుగ జరుపుకుంటారు. తొలకరి చినుకుకు మొలిచిన పశుగ్రాసం తినడం వల్ల జీవాలు రోగాల బారినపడుతాయి. అందుకే పశువులను కాపాడి, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు, పశుపక్షాదులు, పిల్లజెల్ల ఆరోగ్యంగా ఉండాలని సీత్లామాతను పూజిస్తారు. ప్రతిఏటా జూలై నుంచి ఆగస్టు మాసంలో వచ్చే మంగళవారం రోజు మాత్రమే గిరిజనులు భక్తి శ్రద్ధలతో సీత్లాభవానికి పూజలు చేస్తారు.

**పూజ జరుపుకునే విధానం :** పునర్వసు (పెద్ద పుసాల)కార్తె ఆరంభంలో వచ్చే మంగళవారం రోజు ఊరికి దూరంగా ఏర్పాటు చేసిన ఏడు రాళ్లను (దేవతల ప్రతిమలు) గేరు ప్రత్యేకమైన రంగు పూస్తారు. వాటిని తూర్పు వైపు చూసేలా ప్రతిష్ఠిస్తారు. ఈ ఏడు రాళ్లకు ఎదురుగా పడమర వైపు చూసేలా లుంక్డియాను నెలకొల్పుతారు. ఈ విధంగా ప్రతిష్ఠ చేసిన రాళ్లను వర్షాకాలంలో దొరికే పూలతో అలంకరిస్తారు. అలాగే గిరిజనులు తమ ఇళ్లలో ముందు రోజు నానాబెట్టిన జొన్నలు, పప్పు ధాన్యాలతో గుగ్గిళ్ళు వండి (వాసోడి) నైవేద్యం పెడతారు. ఇంట్లో వండిన బెల్లం అన్నం (లాప్సీ), గంగాజలంతో పూజలు చేస్తారు. ఉల్లిపాయ, ఎండుమిర్చి, కానుకలు సమర్పిస్తారు. గిరిజన లంబాడీ మహిళలు గుంగ్టో, ఫూల్యాగోణ్లో ధరించి డప్పు చప్పుళ్లతో నృత్యం చేస్తూ, పాటలు పాడుతూ సీత్లామాతను పూజిస్తారు. అనంతరం గొర్రెపోతును బలిచ్చి దాని పేగును సీత్లాభవాని నుంచి లుంక్డియా వరకు సాగదీసి కడుతారు. అలా పరిచిన పెద్ద పేగు పై నుంచి ఆవులను, ఎడ్లలను, గొర్లను దాటిస్తారు. ఈ సమయంలో నైవేద్యంగా తెచ్చిన గుగ్గిళ్లను పశువులపై చల్లుతారు. ఇలా చల్లడం వల్ల పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా సీత్లామాత కాపాడుతుందని గిరిజనులు నమ్మిక. సాయంకాలం వేళ బంధువులు, స్నేహితులు, తోబుట్టువులతో గిరిజన తండాల్లో పండుగ సందడి నెలకొంటుంది.

# కుమారుడి జ్ఞాపకార్థంగా అంగన్వాడి సెంటర్‌కి పైకప్పు రేకులు అందజేత..



**పర్వతగిరి, జులై 09 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవిలాల్ తండా గ్రామస్తులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కుమారుడు కీర్తిశేషులు జాటోత్ చేతన్ నాయక్ జ్ఞాపకార్థంగా మండలంలోని రోల్లకల్ అంగన్వాడి కేంద్రానికి పైకప్పు రేకులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లూనావత్ మంగ నాయక్, రోలకల్ మాజీ సర్పంచ్ జనగాం సమ్మయ్య, నారాయణపురం కాంగ్రెస్ కార్యకర్తలు కొత్తూరు రవి, మూడు మోహన్, కందికట్ల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 9 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ శాఖ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. అనంతరం నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భారతదేశంలో జాతీయ భావజాలం కలిగిన అతి పెద్ద విద్యార్థిసంఘంగా ఏబీవీపి 1948లో స్థాపించబడిందని అధికారికంగా దీనిని 1949, జూలై 9న నమోదు చేశారని ప్రపంచములో అతి పెద్ద విద్యార్థి సంస్థగ ఎబివిపి అవతరించిందని ఆయన అన్నారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమములో ఎబివిపి కీలకమైన పాత్ర పోషించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి ఎబివిపి కృషి ఉందని అన్నారు. ఈ కార్యక్రములో విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ డాక్టర్ లింగంపల్లి బిక్షపతి జీవితం వృధాగా పోలేదు

- మరణించినా జీవించు - మహబూబాబాద్ మెడికల్ కాలేజీకి దేహదానం
- భవిష్యత్తు వైద్య విద్యార్థులకు పరిశోధన గ్రంథంగా ఉపయోగపడుతుంది
- తెలంగాణ నేత్ర శరీర అవయవదాతలు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరికిపండ్ల అశోక్



**మరిపెడ, జూలై 09 (ప్రజాజ్యోతి) :** అవయవదానం, దేహదానం, అత్యున్నతమైన దానమణి, మానవత్వంతో అమర త్వం, మరణానంతర జీవం, మరణించి జీవించండనీ, అవనిపై అత్యున్నతమైన దానం అవయవదేహధానమణి, మానవ జన్మకు మహా అవకాశం, నేత్రదానంతో అంధులలో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షు, దేహదానంతో భావి వైద్యుల పరిశోధనలకు గ్రంథంగా ఉపయోగపడవచ్చునని కామ్రేడ్ డాక్టర్ లింగంపల్లి బిక్షపతి చనిపోయిన తర్వాత దేహాన్ని కాల్చడం ద్వారా బూడిదపాలు చేయకుండా భవిష్యత్తు డాక్టర్లకు గురువుగా ఉపయోగపడేలా పార్థివ దేహాన్ని దానం చేయడం ప్రపంచంలో అత్యున్నత కార్యక్రమమని తెలంగాణ నేత్ర అవయవదాతల సంఘం తెలంగాణ రాష్ట్ర సహాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ పేర్కొన్నారు. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామస్తులు ప్రముఖ కామ్రేడ్ సీనియర్ నేత డాక్టర్ లింగంపల్లి బిక్షపతి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యుల అనుమతితో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు వారి పార్థివ దాహం దేహాన్ని దానం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని వారి సంస్కరణ సభలో బుధవారం నాడు ప్రభుత్వం అందజేసిన అభినందన పత్రాన్ని డాక్టర్ అశోక్ పరికిపండ్ల మరియు డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కమ్యూనిస్టు నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు డాక్టర్ లింగంపల్లి బిక్షపతి సేవలను కొనియాడారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



భీమదేవరపల్లి, జూలై 9 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ , బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలమేరకు ఎర్రబెల్లి గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల ఆర్ఐ, గ్రామ కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదా రులు 1) దేవులపల్లి మల్లమ్మ, 2) రేణ లలిత, 3) సర్ద నర్సమ్మ,4) నాగవెల్లి రాణి, 5) పటేరు సుజాత, 6) ఎగ్గడి రమలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి కాంగ్రెస్ పార్టి గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దసాని వరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల యిటువంటి కాలేరు శ్రావణ్ కుమార్, దస్తరి శ్రావణ్ కుమార్, నలివెల దిలీప్, దస్తరి దయాకర్, రేణ ప్రవీణ్ కుమార్, దోనికెల సురేష్ గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మరో రికార్డుకు సిద్ధమైన కేంద్రమంత్రి బండి

- పుట్టినరోజు కానుకగా విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ



**భీమదేవరపల్లి, జూలై 9 (ప్రజా జ్యోతి) :** ఈనెల 11 న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం పురస్కరించుకుని సైకిళ్ల పంపిణీ చేయనున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ హైస్కూల్లో 10.వ. తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు 20,000.వేల సైకిళ్లను నెల రోజుల్లో ప్రధాని నరేంద్ర మోదీ కానుకగా బండి సంజయన్న అందజేయనున్నారు. బుధవారం కరీంనగర్ లో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో కలిసి సైకిళ్ళ పంపిణీ ప్రారంభించిన బండి సంజయ్. సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ ఫండ్) చెల్లించి 20.వేల సైకిళ్ళను కొనుగోలు చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్ కలెక్టర్ ల ద్వారా డి ఈ ఓ, ఎం ఈ ఓ స్కూల్ వారిగా విద్యార్థిని విద్యార్థులు ఎంతమంది ఉన్నారనే జాబితా ఆధారంగానే పంపిణీ చేయనున్నట్లు జిల్లా బిజెపి నాయకులు పృథ్వీరాజ్ గౌడ్ తెలిపారు.

# ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు



**భీమదేవరపల్లి, జూలై 9 (ప్రజాజ్యోతి):** ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలకు వెళ్లారు. మండలంలోని కొత్తకొండలో చంటయ్యపల్లి తదితర గ్రామాలలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు యాట పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని దేవతలను ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు యాటపోలు శ్రీనివాస్, కనకయ్య, శ్రీనివాస్, సంజీవ్, రాజు, రాయి శెట్ట వణేష్, బొల్లవైన చిరంజీవి, యాటపోలు సమ్మయ్య, రవీందర్, సంపత్, కందుల వెంకన్న, కుమారస్వామి, కోల సంపత్/, కోల రాము, దండేవేన మొగిలి, శరత్, తదితరులు కుటుంబాలు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ అధ్యాపకునికి డాక్టరేట్





**భీమదేవరపల్లి, జూలై 9 (ప్రజా జ్యోతి):** మండలం లోని ముల్కనూర్ మోడల్ స్కూల్ లో గణిత శాస్త్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న రవీందర్ రెడ్డి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కాకతీయ యూనివర్సిటీలో మ్యాథమెటికల్ అనే అంశం పై రవీందర్ రెడ్డి సిద్ధాంత గ్రంథం రాశారు. ఇందుకుగాను సోమవారం కాకతీయ యూనివర్సిటీలో జరిగిన 23వ స్నాతకోత్సవంలో రవీందర్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రెహమాన్, అధ్యాపకులు అభినందించారు.

# కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**ఆత్మకూరు, జులై 09 (ప్రజాజ్యోతి) :** కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే పరామర్శించారు. రవి నాన్నమ్మ అలువాల వినోద మృతి కి సంతాపం వ్యక్తం చేశారు. రవి కుటుంబాన్ని పరామర్శించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పార్టీ కోసం పని చేసిన వారికి అండగా నిలుస్తామన్నారు. మండల సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు ఉన్నారు.


# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**హసన్ పర్తి, జులై-09(ప్రజాజ్యోతి) :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బండి రజనీ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని జయగిరి, పెంబర్తి, గంటూరుపల్లి గ్రామాల కార్యకర్తలతో వివిధ సమావేశాల్లో పాల్గొని మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కందుకూరి చంద్రమోహన్, ఎల్లవుల కుమార్ యాదవ్, విక్టరీ బాబు, చింతల లక్ష్మణ్ యాదవ్, పెసరు శరత్ రెడ్డి, బొమ్మగాని వెంకటేష్ గౌడ్, బట్టు రాకేష్ యాదవ్, మేకల భగవాన్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జయగిరి గ్రామ అధ్యక్షుడు పంజల కుమారస్వామి, పెంబర్తి గ్రామ అధ్యక్షుడు కొయ్యడ గోపి,గంటూరు పల్లి గ్రామ అధ్యక్షుడు రవీంద్ర చారి, మాజీ ఉపసర్పంచ్ పుట్కూరు సారయ్య,మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి,మహేందర్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మడేలయ్య గుడి నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

- బిఆర్ఎస్ జిల్లా నాయకులు - ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి



**రాయ పర్తి, జూలై 9 ప్రజా జ్యోతి :** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన రజక కులస్తుల వినతి మేరకు నిర్మాణంలో ఉన్న గుడి పనులను పూర్తి చేయుట కోసం గ్రామస్తులు రజకుల కోరిక మేరకు ఒక లక్ష రూపాయల విరాళాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించినట్లు చైర్మెన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని భక్తి భావం పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రజక కుల సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## జెండాలు భుజాన మోస్తూ.. కధం తొక్కిన కార్మికులు

మిర్యాలగూడ, జులై 09,(ప్రజాజ్యోతి): కార్మికుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మిక నేతలు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.స్థానిక సుందరయ్య పార్క్ నుండి




బస్టాండ్ రాజీవ్ చౌక్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నేతలు మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కొత్త లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేసుకో వాలన్నారు. గతంలో ఉన్న 29 లేబర్ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం కనీస వేతనం కోసం కార్మికులు బలమైన ఉద్యమాలుచేయాలన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. ఈకార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రామ్మూర్తి,. రవి నాయక్, బావాండ్ల పాండు, ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు బంటు వెంకటేశ్వర్లు, సయీద్, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎన్. నాగయ్య, నాయకులు చాంద్ పాషా, శివ కుమార్, టిఎన్టియుసి నాయకులు అంజి బాబు, బి ఆర్ కే వి నాయకులు డి.అంజయ్య, హైమద్, గుణగంటి రామ చంద్ర, బి ఎం నాయుడు, మంద రాజు,లింగమయ్య, శ్రీను, బొందు పార్వతి, రాధాబాయి, కరీమునిస్సా బేగం తదితరులు పాల్గొన్నారు.

## యావత్ భారతంలో విద్యార్థి సమస్యల కోసం పోరాడేది ఏబీవీపీ

### వైభవంగా ఏబీవీపీ 77వ, ఆవిర్భావ దినోత్సవం

మిర్యాలగూడ, జులై 09,(ప్రజాజ్యోతి): కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు విద్యార్థి సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న సంస్థ అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎబివిపి)అని అన్నారు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిపర్తి శివ.ఎబివిపి 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణంలోని నాగార్జున కాలేజ్ లో ఘనంగా నిర్వహించారు




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీ యవాదం కోసం పనిచేస్తు న్న ఏకైక అతిపెద్ద విద్యార్థు సంఘం ఏబీవీపీ అన్నారు. జులై 9 1949 ఢిల్లీ యూనివర్సిటీలోకొంతమంది విద్యార్థులు తో ప్రారంభ మైన విద్యార్థి సంఘం ఎబివిపి నేడు 56 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా కొనసాగు తుందన్నారు.ఈ దేశం కోసం ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు.జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడు తుందన్నారు.తెలంగాణ ఉద్యమంలో కూడా నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసిఉద్యమానికి ఊపిరి పోసిందని తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందర్ని తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని అన్నారు. స్వామి వివేకానంద, అంబేద్కర్,భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తున్నదన్నారు. ఈ దేశం కోసం జాతీయత కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఏబీవీపీ ఎప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయభావన నింపడానికి ఏబీవీపీ ఉన్నప్పుడు పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నగర కార్యదర్శి బొల్లెపల్లి మధుమోహన్ రాజు, నగర సంయుక్త కార్యదర్శి మనోజ్ , పూర్వ కార్యకర్త గుండ్లపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మ ను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

మల్లేపల్లి, జులై 09,(ప్రజాజ్యోతి): కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు కంభంపాటి వెంకటమ్మ గారి తండ్రి నరందాసు మల్లయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించగా నేడు దశదినకర్మ సందర్భంగా నరందాసు మల్లయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం చింతకుంట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పంది రుద్రమ్మ శ్రీను గత కొన్ని రోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి స్వగృహంలో శ్రీను ను పరామర్శించడం జరిగింది.వారితో పాటు టీపీసీసీ సభ్యులు పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాప నాయక్, మాజీ సర్పంచులు శ్రీను, వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్, శివ, రమేష్,నాయకులు ఎల్లయ్య, దాసరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరి లో 14 న జరిగే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్

తుంగతుర్తి, జులై 9,(ప్రజా జ్యోతి): ఈనెల 14 న తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అధ్యక్షతన జరగబోయే బహిరంగ సభను విజయ వంతం చేయాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ అన్నారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన ఏడదున్నర కాలంలోనే రేషన్ కార్డులు రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. సన్న బియ్యం పథకం దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, రైతులకు రుణమాఫీ, పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.12000 ఇస్తూ రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగిస్తుందన్నారు. నేడు మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ..ఎమ్మెల్యే మందుల సామెల్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తగా



ప్రతి ఒక్కరు పార్టీకి సేవకులుగా పనిచేసి నియోజకవర్గంలో తొలిసారిగా బహిరంగ సభ ను విజయవంతం చేసే దిశగా పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, దేవాలయం కమిటీ చైర్మన్ సంజీవ, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, కలకోట్ల మల్లేష్,మాచర్ల అనిల్, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,కటకం వెంకటేశ్వర్లు, బొంకురి రమేష్ ,ప్రవీణ్ రెడ్డి ,అబ్దుల్, సూరయ్య,మాదర బోయిన రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడుపులో బిడ్డలను చంపిన గాయత్రి ఆసుపత్రి

### డాక్టర్ కు అండగా నిలబడ్డ రాజకీయ నాయకులు

### అబార్షన్ చేసిన నేరస్తులను విడుదల చేయడంపై తీవ్ర ఆగ్రహం

### ఆసుపత్రి, దయాగ్నోస్టిక్ సెంటర్ ను శాశ్వతంగా మూసివేయాలని బిఆర్ ఎస్ డిమాండ్

భువనగిరి,జులై 9(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిన్న గాయత్రి ప్రైవేట్ ఆస్పత్రిలో,లింగ




నిర్ధారణ,మరియు అబార్షన్లు చేసిన ఘటనలో,నేరస్తులను వెంటనే విడుదల చేయడాన్ని నిరసిస్తూ,బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రిన్స్ చౌరస్తా వద్ద,రాస్తారోకో నిర్వహించి భారీ ఎత్తున నిరసన తెలపడం జరిగింది.ఈ సందర్భంగా,బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శి లు కిరణ్ కుమార్,రచ్చ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వచ్చి రాని వైద్యం తొ ప్రజల ప్రాణాలను తీస్తున్న డాక్టర్ శివ కుమార్ ఆసుపత్రి లైసెన్సు ను అతడి సర్టిఫికెట్ లను క్యాన్సల్ చేయాలనీ,డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు విచ్చలవిడిగా ప్రయివేట్ ఆసుపత్రి లు మరియు స్కానింగ్ సెంటర్ లు నెలకొల్పుతూ,యధేచ్చగా వ్యాపారం చేస్తూ,కోట్ల రూ సంపాదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఆసుపత్రు లలో ఇన్ని సంఘటన నలు జరిగిన,ఏ నాడు కూడా వైద్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికారులు తుతూ మంత్రం గా దాడులు చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా నిందితులకు,వెంటనే శిక్షపడేలా చెయ్యాలని, ఇలాంటి సంఘటనలు పట్టణంలో మళ్లీ జరగకుండా చూడాలని నిందితులను కఠినంగా,శిక్షించాలని,



నిందితులను కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సభ్యులు కాపాడడం జరిగిందని,అన్నారు.ఇలాంటి చర్యలు మరి ఒక్కసారి జరగకుండా చూడాలని ఇలాంటి,సంఘటనలు మరరొ క్కసారి జరిగితే బిఆర్ఎస్ పార్టీ,రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి ని కలిసి ఇలా కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో లింగ నిర్ధారణ మరియు,అబార్షన్లు చేయడం జరుగుతుంది కావున ఆసుపత్రులను కలెక్టర్ మరియు మీరు డిహెచ్ఎంఒ పరిశీలించి అలాంటి ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్, ఎన్నబోయిన ఆంజనేయులు, సూరపల్లి రమేష్,మాజీ జెడ్పిటిసి,సందెల సుధాకర్, నాయకులు ఇట్టబోయిన గోపాల్,కుశంగల రాజు,బర్రె రమేష్,తాడూరు బిక్షపతి దిడ్డికాడి భగత్ మైనారిటీ నాయకులు,ఎక్బాల్ చౌదరి బబ్లు,ఇస్మాయిల్,ముజీబ్, అంజద్,రహీం,మహిళా నాయకులు రత్నపురం పద్మ ఇట్టబోయిన పావని,వనజ ప్రవీణ్,మొత్కుపల్లి అజయ్ పెంట నితీష్ నాగారం సూరజ్, చిన్న,షాగంటి నరసింహ, నాగరాజు యూత్ లీడర్ సయ్యద్ ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులు వెంటనే ప్రారంభించాలి

### మండల కేంద్రంలో రెండు సంవత్సరాలు అవుతున్న మొదలు కాని రోడ్డు విస్తరణ పనులు

తుంగతుర్తి, జులై 9,(ప్రజా జ్యోతి): గత ప్రభుత్వం హయాంలో మంజూరైన రోడ్డు వెడల్పు మరియు సెంట్రల్ లైటింగ్ పనులు రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రారంభించకపోవడం శోచనీయమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మండిపడ్డారు. మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద రోడ్డుపై పొర్లు దండాలు పెడుతూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండల కేంద్రానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్



గాదరి కిషోర్ కుమార్ సహకారంతో రూ.3.50 లక్షలతో రోడ్డు వెడల్పు చేసి సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసేవిధంగా పని మంజూరి చేసి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి శంకుస్థాపన చేశారన్నారు. తధనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు పనులు ప్రారంభించక పోవడం వారి అలసత్వానికి నిదర్శనం అని అన్నారు. తుంగతుర్తి ప్రజల కష్టాలను ప్రభుత్వం దృష్టికి తేవాలనే ఉద్దేశ్యం తో రోడ్డుపై పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలియజేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడితే 1400 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని చెబుతున్న ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపెట్టాలన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన పనులను ముందుకు తీసుకువెళ్లకపోవడం ఈ ప్రభుత్వాన్ని అలసత్వమా లేక నిధుల కొరత తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. లేదంటే వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు గుండగానీ రాములు గౌడ్, మండల నాయకులు గోపగాని రమేష్, కదారి దాసు, గుడిపాటి వీరయ్య,గాజుల యాదగిరి, మాజీ సర్పంచులు కొండగడుపుల నాగయ్య, వీరోజీ, రాములు నాయక్,మల్లెపాక రాములు, సోమేశ్, తడకమళ్ల రవికుమార్,గోపగాని వెంకన్న,వెంకటేష్,మల్లేష్, సాయికిరణ్..వెంకన్న. అశోక్,మల్లిఖార్జున్,జాని తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీ బిజెపి ప్రభుత్వం

**కార్మికుల 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలి**

**ప్రపంచ కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి**

**అసంఘటిత రంగ కార్మికులకు 26 వేల వేతనం ఇవ్వాలి**

**కార్మికుల దేశవ్యాప్త సమ్మె విజయవంతమైంది : నేతలు**

**సిపిఐ సిపిఎం సిఐటియు కార్మిక సంఘాల ర్యాలీలు**

సంస్థాన్ నారాయణపురం, జులై 09(ప్రజాజ్యోతి): ప్రపంచ కార్మికులు ఉద్యమాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని



అమలులోకి తేవాలని పి ఐ టి యు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్ లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిఐటియు ఏఐటియుసి సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు తహసిల్దార్ కార్యాలయం ముందు, స్థానిక చౌరస్తాలో ధర్నాలు నిర్వహించారు. అంతకు ఒదు వేరువేరు గా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దోనూరు నర్సిరెడ్డి, బచ్చనగోని గాలయ్య యాదవ్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 11 ఏళ్లుగా కార్మికులు సాధించుకున్న పని గంటల విధానాన్ని, హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. దశాబ్దాల చరిత్ర ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని తొలగించడం అంటే కార్పొరేట్ శక్తులకు వంత పాడటమేనని ధ్వజమెత్తారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్ ల వలన కార్మికులు సమ్మె చేసే కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తుల ప్రైవేటీకరణ విధానాన్ని వదిలివేయాలని, అసంఘటిత రంగ కార్మికుల వేతనాలను 26 వేలుకు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమాలలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గుంటూజు శ్రీనివాస చారి, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక



భాస్కర్, సిపిఎం మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, ఏఐటిసి మండల అధ్యక్ష కార్యదర్శిలు దుబ్బాక సంజీవ, చిలువేరు అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా దొంతగోని పెద్దలు, మహిళా సంఘం జిల్లా వివరాలు మల్లేపల్లి లలిత, రైతు సంఘం నాయకుడు తుమ్మల నర్సిరెడ్డి, సిఐటియు, ఎ ఐ టి యు సి నాయకులు బైకని మల్లేష్, చింతకాయల నరసింహ, కొంగరి మారయ్య, కలకొండ సంజీవ, మంచాల సైదులు, పల్లె మల్లారెడ్డి, మంచాల జంగయ్య, కప్పల నరసింహ, పందుల యాదగిరి ముత్యాల అంజయ్య, గుండు నరసింహ, చింతకింది చంద్రమ్మ, బద్రగోని చంద్రకళ, ఏర్పుల సావిత్రి, వై అరుణ, డి వనజ, రేవనపల్లి వీర స్వామి, పుష్పలత, ముత్యాల చంద్రకాంత్, ఇంతకుముందు లింగమ్మ, పి విజయ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వ విధానాలపై నిరసన

కోదాడ టౌన్,జూలై 9 (ప్రజా జ్యోతి): ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కోదాడలో చేపట్టిన సార్వత్రిక సమ్మె బుధవారం విజయవంతం అయింది. వందలాది మంది కార్మికులు రోడ్డుపై భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్మిక సంఘాల జెండాలతో ప్రయాణం రెప రెప లాడింది. వాణిజ్య, వ్యాపార సంస్థలు బంద్ చేయించారు. ప్రజాసంఘాల కళాకారులు ఆట.. పాటలతో ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. డివిజన్ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో పలు సంఘాల . రాజకీయ పార్టీల



నాయకులు, కార్మిక సంఘాల సిఐటియు నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చి కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ. కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తిసుక వచ్చిందన్నారు వాటిని కార్మిక వర్గాల హక్కులను హరించినట్లేనని అన్నారు కార్మికులందరూ సంగటితమై బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు పరిచేంతవరకు పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బస్సు షెల్టర్‌ను
ప్రారంభించిన ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న

ప్రజాజ్యోతి : బిక్నూర్ భిక్కనూరు మండలం లక్ష్మీదేవినిపల్లిలో ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న బస్సు షెల్టర్ ను ప్రారంభించారు .ప్రజా సౌకర్యార్థం బస్సులను ప్రారంభించడం సంతోషమని తెలిపారు .గ్రామ ప్రజలు ఐకమత్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు వీడిసి అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

వర్షాలు కురవకపోవడం

## వల్ల రైతుల్లో ఆందోళన



ప్రజా జ్యోతి: బిక్నూర్ వర్షాకాలం మొదలై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ అనుకున్న రీతిలో వర్షాలు పడకపోవడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు ఏ పంట వేయాలో తెలియని అయోమయంలో పడిపోతున్నారు.

రామేశ్వర్ పల్లి రోడ్డుకు

## తాత్కాలిక మరమ్మత్తు పనులు

ప్రజా జ్యోతి బిక్నూర్ (జూలై 9) బిక్నూర్– రామేశ్వర్ పల్లికి వెళ్లే రోడ్డు వర్షాలకు అధ్వానంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నందున %ఎణజ%అధ్యక్షులు సూర్యకాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు .ఆయన వెంటనే స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడి తాత్కాలిక మరమ్మత్తులను చేయాలని ఆదేశించారు.

## ఆలయ అభివృద్ధి కై విరాళం



కామారెడ్డి ప్రతినిధి జూలై 9. (ప్రజాజ్యోతి) మాచారెడ్డి మండల కేంద్రం చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి వెంకట్ రెడ్డి శాంత హైదరాబాద్ వాస్తవ్యులు రూపాయలు 25021/- తమ వంతు సహాయంగా ఆలయ కమిటీ చైర్మన్ శనగరం కమలాకర్ రెడ్డి కి విరాళంగా అందజేశారు. అనంతరం వారికి ఆలయం తరపున సన్మానం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి ఈవో ప్రభు రామచంద్రం జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా మంత్రి

## సీతక్క పుట్టినరోజు వేడుకలు

ఐకెపి ఆధ్వర్యంలో పలువురు
పేదలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ



కమ్మర్ పల్లి. జులై 9,ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలంలోని బషీరాబాద్ చౌట్పల్లి గ్రామాలలో ఐకెపి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంట గంగాధర్ ఆధ్వర్యంలో ఐకెపి సిబ్బంది, మహిళలు రాష్ట్ర మంత్రి సీతక్క పుట్టినరోజు వేడుకలను ఆదర్శవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్పల్లి మండల ఐకెపి ఎపిఎం , ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగాధర్ మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు వృధా ఖర్చులు చేయకుండా తమ సంస్థ ప్రధాన లక్ష్యమైన పేదలకు సహకరించేలా ఉండాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అందులో భాగంగానే మహిళా సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్న రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క యొక్క పుట్టినరోజు వేడుకలను నలుగురు నిరుపేదలకు బియ్యము పప్పులు ఇతర నిత్యవసరాలు బషీరాబాద్ మరియు చౌటుపల్లి గ్రామాలలో పంపిణీ చేసి నిర్వహించామని తద్వారా మహిళా సంఘ సభ్యులు తమ పిల్లల పుట్టిన రోజున కూడా ఇతర పేదలకు సహకరించేలా సందేశం ఇవ్వగలిగామని అన్నారు. కాగా ఇట్టి బియ్యం పప్పులు మహిళా సమాఖ్య ప్రతినిధులు మరియు సిబ్బంది సమకూర్చడం విశేషం. ఈ కార్యక్రమంలో సిసిలు భాగ్యలక్ష్మి, పీర్య, చౌట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా సమాఖ్య ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.

## గంగమ్మ వాగు బ్రిడ్జి పెండింగ్ పనులు ప్రారంభం



రామారెడి జూలై 9 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జ్ పెండింగ్ పనులను త్వరగా పునర్ ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఏదైతే గత పాలకులు బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు కాంట్రాక్టర్ దగ్గర కమిషన్లకు లోబడి పనులను మధ్యలో ఆపివేయడం జరిగింది..? ఈ బ్రిడ్జి పెండింగ్ పనులపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజల కు ఇబ్బందులు జరగకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు సమాచారం ఇవ్వగానే వ్యక్తిగత చొరవ తీసుకొని సుమారు 70 లక్షల రూపాయల పనిని ప్రారంభించినందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నేత ఏఎంసీ డైరెక్టర్ రావుఫ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్మగౌడ్, తూర్పు రాజు,మండల సీనియర్ బండి ప్రవీణ్,జెసిబి శేఖర్,మండల కోఆర్డినేటర్ రంగు రవి, నామాల రవి,మండల యూత్ అధ్యక్షుడు పిప్పరి గణేష్, ల్యాగాల ప్రసాద్, కటికె సాయి, యూత్ ప్రెసిడెంట్ అద్నాన్, సిరిగిరి లింబాద్రి, గండ్ల రాజయ్య, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం



రామారెడ్డి జూలై 09 (ప్రజా జ్యోతి) ఏబీవీపీ రామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. 77 సంవత్సరాలనుండి విద్యార్థి పరిషత్ నిరంతరం విద్యార్థుల సమస్యల పైననే కాకుండా భారత దేశంలో ఎక్కడ అయితే దేశ విద్రోహ శక్తులు ఈ దేశాన్ని విచ్ఛిన్నం చెయ్యాలి అని చూసారో వాళ్ళకి అడ్డగోలుగా ఉంటు కళాశాల కేంద్రాలుగా విద్యార్థులని జాతీయవదు లుగా తయారు చేసి దేహాస పునర్నిర్మాణం కోసం పాటుపడేలా లక్షల మంది కార్యకర్తలతో దేశం లో అతి ఎక్కువ మెంబర్షిప్ తో స్టూడెంట్స్ బేస్డ్ మాస్ ఆర్గనైజేషన్ గా ఈ దేశంలో మొదటి స్థానంలో ఉంది. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్, దారి, సందీప్, సాయి, సంజీవ్, భరత్, రాజు, సాయి, రవి, నిఖిల్, వినయ్, నిశాంత్, సుచిత్, భరత్, చందు, అరవింద్, షేకర్, హరీష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎల్లారెడ్డిలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ఎల్లారెడ్డి జూలై– 09(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బుధవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా లో ఏబీవీపీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు మాట్లాడుతూ..జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా 1949లో ఏర్పడిన విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. జ్ఞానం,శీలం, ఏకథ ఏబీవీపీ నినాదం అని.. 2024 25 నాటికి ఈ సంస్థకు 60 లక్షలకు మంది సభ్యులు ఉండటం యువతలో ఈ విద్యార్థి సంఘానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. విద్యార్థి రంగ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సేవా కార్యక్రమాల్లో సైతం ముందుందని అన్నారు. దేశ రక్షణ కోసం ఆర్మీలోనైనా పని చేయాలి, లేదంటే ఏబీవీపీ లోనైనా పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డి ప్రాంతంలో అనేక విద్యారంగ సమస్యలు పరిష్కరించామని అందులో భాగంగానే ఎల్లారెడ్డికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ కళాశాల వంటి విద్యా సంస్థల ను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం లో ఏబీవీపీ తరుపున చేసిన పోరాటలు మరువలేనిదని గుర్తుకు చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు బత్తిని దేవేందర్, రాజేష్, సాయి ప్రసాద్, విద్యాసాగర్, తులసీదాస్, వినోద్, సృజన్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊపిరితిత్తుల మార్పిడి కోసం

## సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత

– 26 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన బద్దం నిశాంత్ రెడ్డి

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ప్రతినిధి జూలై 9. (ప్రజా జ్యోతి) హైదరాబాద్ లోని సికింద్రాబాద్ యశోద వైద్యశాలలో వేలంపాటి త్రివేణి (43) ఊపిరితిత్తుల మార్పిడి ఆపరేషన్ కావలసిన ఓ నెగిటివ్ రక్తం అందు బాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుడు సంప్రదించడంతో భిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే కామారెడ్డి నుండి హైదరాబాద్ వెళ్లి సకాలంలో ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో 26వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన గడ్డం నిశాంత్ రెడ్డికి ఉప్పల శ్రీనివాస్ గుప్త తరఫున అభినందనలు తెలియజేశారు. సమాజంలో ఎవరికో ఇబ్బంది వస్తే నాకేమిటి అనే భావనను వదిలి పెట్టాల్సిన అవసరం ఉందని,తోటి వారికి సాధ్యమైనంత వరకు సహాయం చేయాల్సిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తి పైన ఉందని అలాంటి గొప్ప ఆదర్శవంతమైన వ్యక్తులలో నిశాంత్ రెడ్డి ఒకరిని వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



నాగిరెడ్డిపేట్,జులై9(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలానికి నూతన ఎస్సైగా గా పదవి బాధ్యతలు చేపట్టిన భార్గవ్ గౌడ్ ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉమ్మన్నగారిమనోహర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,ఎంపీటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు మోతె శ్రీనివాస్, నాయకులు వంశీగౌడ్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, ఫరీద్, హన్మంత్ రెడ్డి, కాంత్ రెడ్డి, బాబురావు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల కట్టడాలను వేగవంతం చేయాలి

– ఇందిరమ్మ కమిటీ మెంబర్ అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్



బీబీపేట జూలై 9. ప్రజాజ్యోతి ఇందిరమ్మ ఇండ్ల కట్టడాలను వేగవంతం చేయాలని బిబిపేట మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాకేష్ రెడ్డితో కలిసి నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిశారు. ప్రతి సోమవారం బిల్లులను చెల్లిస్తుందని కావున ఇండ్ల నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు రోడ్డ రాజు, లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తుకై చెట్లను నాటాలి

– ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూర్, జూలై 9 (ప్రజాజ్యోతి) చెట్లు పెంచడంతో పాటు వాటి సంరక్షణ కూడా చూడాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, అన్నారు. ఆలూరు మండలం దేగం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ పరిసర ప్రాంతాల్లో చెట్లను నాటడం జరిగింది అలాగే గౌడ సంఘం, అబ్కారీ శాఖ ఆధ్వర్యంలో ఈత చెట్లను నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చెట్లను నాటడం అంటే భావితరాల భవిష్యత్తుకు మంచి ఆరోగ్యాన్ని అందించడమే అని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా చెట్లను నాటి వాడి సంరక్షణ చూడాలని చెట్లు ఉంటేనే ఆరోగ్యం ఉంటుందని ఎన్ని కోట్లు సంపాదించిన గాలిని కొనలేమని ఈ వేడి వాతావరణ మార్పులు అన్ని అరికట్టాలి అంటే చెట్లు ఉండాలని చెరువు కట్టలపై ఇతర భూముల్లో ఈత తాటి చెట్లు అడవి ప్రాంతాల్లో పండ్ల చెట్లును పెట్టాలని అన్నారు. అనంతరం గంగపుత్ర సభ్యులకు గంగమ్మ ఆలయ నిర్మాణం కోసం పది లక్షల ప్రొసీడింగ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రీకాంత్,గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పెంటన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు

ఏర్గట్ల జులై 09:( ప్రజాజ్యోతి )మండల కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహం బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య%శ%లో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి, నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించార. ఈ కార్యక్రమములో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల శివకుమార్, ఎర్గట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి, పన్నాల నర్సరెడ్డి, గడ్డం జీవన్ రెడ్డి, కూరాకుల బోర్రన్న,బద్దం లింగారెడ్డి, ముస్కె మోహన్ రెడ్డి, కొలిప్యాక రవి, శివన్నోళ్ళ రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి తహశీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఎడపల్లి ప్రజాజ్యోతి జులై 09: : ఎడపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 833 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ దత్తాత్రేయ తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను కూడా వెంటవెంటనే పరిశీలిస్తూ, అర్హులైన వారికి మంజూరీలు తెలుపాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయంలోని పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి అధికారులకు సూచనలు చేసారు

## జిల్లాలో లాంచనంగా వన మహోత్సవం ప్రారంభం



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి జులై 09: పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర పర్యావరణం అందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి బుధవారం బోధన్ పట్టణంలోని మధుమలంచ డిగ్రీ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లాంచనంగా మొక్కలు నాటి జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత గురించి ఎవరికి వారు గుర్తిస్తూ, విధిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం కాపాడబడడంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షాలు కురుస్తాయని, జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని గుర్తు చేశారు. ఇది మనకే కాకుండా మన భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తూ పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగానే కాకుండా, మన అవసరాల రీత్యా కూడా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ, సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తోందని గుర్తు చేశారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, తమ పిల్లలను అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ బడులలలో చదివించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో వన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పక్షం రోజులలోనే పూర్తి స్థాయిలో మొక్కలు నాటి సంపూర్ణ లక్ష్యం సాధించేలా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేశామని అన్నారు. గత సంవత్సరం వన మహోత్సవం సందర్భంగా 43 లక్షల మొక్కలు నాటగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటుతున్నామని తెలిపారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఈ లక్ష్య సాధన కోసం ముందుగానే నర్సారీలలో మొక్కలను సిద్ధం చేసి, అనువైన ప్రదేశాలలో గుంతలు తవ్వి మొక్కలు నాటేందుకు అధికారులు, సిబ్బంది అందరినీ సన్నద్ధం చేశామని కలెక్టర్ వివరించారు. గత ఏడాది వన మహోత్సవం అమలులో జరిగిన లోటుపాట్లను గుర్తిస్తూ, ఈసారి అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా, పకడ్బందీగా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, దీని వల్ల ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయ వనరులు సమకూరుతాయని కలెక్టర్ అన్నారు. అన్ని వర్గాల వారిని వన మహోత్సవంలో భాగస్వాములు చేస్తూ, జిల్లాలో సంపూర్ణ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీఓ సాయాగౌడ్, సివిల్ సప్లై డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, అధికారులు, స్థానికులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాలల మోజులో ఆర్థికంగా నష్టపోవొద్దు

– జిల్లా విద్యాధికారి రాధాకిషన్



**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 09 :** విద్యార్థులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నిత్యం కృషి చేస్తున్నారని,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి ఆర్థికంగా నష్టపోవొద్దని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అన్నారు. ఎంఈఓ బుచ్చ నాయక్ తో కలిసి శివ్వంపేట మండలంలోని చిన్నగొట్టిముక్కుల, పెద్దగొట్టిముక్కుల,గోమారం ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి,పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండ ప్రతినిత్యం పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఆశయాలను నేరవేర్చడానికి విద్యార్థులు మరింత కష్టపడి చదవాలని ఆయన తెలిపారు.ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులుంటారని, ఉపాధ్యాయులతో మరింత విద్యాభోదన జరిపించే బాధ్యత తల్లిదండ్రులదేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### మంత్రి దామోదర్ రాజనర్సింహకు

## కృతజ్ఞతలు తెలిపిన కనిగిరి లింగం

**మనోహరాబాద్, జూలై 09,( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ను ఆయన నివాసంలో రాష్ట్ర మాజీ పీసిసి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రీజినల్ కన్వీనర్ కనిగిరి లింగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయి కుమార్ లు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మెదక్ జిల్లాలోని నర్సాపూర్, తూప్రాన్ మండలాల్లోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. డయాలసిస్ కేంద్రాలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావడంతో డయాలసిస్ రోగులకు ఎంతో మేలు జరిగిందని ఇప్పటికే 1000 మందికి పైగా రోగులు డయాలసిస్ సేవను వినియోగించుకోవడంతో మంత్రి ని కలిసి ఆయన కృషిని కొనియాడుతూ కృతజ్ఞతలు తెలియజేశారు. సామాన్య ప్రజలకు చేరువగా వైద్యసేవలు అందిస్తుండడం పై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

- కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని
- పని గంటల పెంపు జీవో 282 ను రద్దు చేయాలని
- కనీస వేతనం రూ26, / వేలు చెల్లించాలని – శివ్వంపేటలో ర్యాలీ, రాస్తారోకో




**శివ్వంపేట ప్రజాజ్యోతి జులై 08:** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శివ్వంపేట లోని రామాలయం గుడి నుంచి తూప్రాన్ -నర్సపూర్ ప్రధాన రహదారి పై వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడు అమలు చేస్తుందని అన్నారు.కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి,వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను ముందుకు తీసుకొచ్చిందని అన్నారు.2025-2026 బడ్జెట్లో తమ కార్పొరేట్ అనుకూల విధానాలకు అనుకూలంగా కేటాయింపులు చేసిందన్నారు. సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది అన్నారు. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమనతలు ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోగా ఈ సమస్యలను మరింత తీవ్ర రూపంలో దాల్చే ఆర్థిక విధానాలకు విచక్షణారహితంగా అమలు చేస్తుందని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి నేట్టేందుకు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ లు,అసోసియేషన్లు 2025 జులై 9న దేశవ్య సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించయని అన్నారు.కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తున్నారనీ అన్నారు.12 గంటల పనిని చట్టబద్ధం చేస్తున్నారని అన్నారు.సామాజిక భద్రత పథకాలను నిధులు తగ్గిస్తుందని అన్నారు.కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ను కఠినతరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించేసిందని అన్నారు.పని స్థలాల వద్ద గేటు మీటింగ్లు కరపత్రాలు పంపిణీ వంటి వాటిని సైతం నిషేధించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులన్నిటిని తుంగలోకి తొక్కుతుందన్నారు. చట్టాలు అమలు చేయని యజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటేట్ విభాగం మార్చడం స్కీమ్ వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించకుండా వెట్టి చాకిరి చేసే విధంగా లేబర్ కోడ్ లు రూపొందించారని అన్నారు.ఈచ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల సమ్మెకు నిర్వీర్యం చేస్తూ సమ్మెలేని పరిస్థితిలను ఈ కోడ్ ల ద్వారా కల్పించి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.అందుకే నాలుగు లేబర్ కోడ్ లను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జూలై 5 తేదీన పనిగంటలను పెంచుతూ జీవో నెంబర్ 282 తీసుకొస్తుంది.ఈ జీవో వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు.ఈ జీవోను రద్దు చేయకపోతే కార్మికులను ఐక్యం చేసుకొని జిల్లా వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అసంఘటిత రంగ కార్మికులైనా ప్రైవేటు, ట్రాన్స్పోర్ట్, హమాలి కార్మికులకు వేల్ఫేర్ బోర్డు లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల ప్రైవేట్ కరణ ఆపాలని లేకపోతే దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి దీర్ఘకాలిక పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఉదయం నుండే పలు పరిశ్రమలు బంద్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్, వెంకటేష్, భిక్షపతి, రేణుక, విజయలక్ష్మి, గోపమ్మ, లక్ష్మి, స్వామి, బాలకృష్ణ వసంత, మాధవి, పలు రంగాల కార్మికులు పరిశ్రమల కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంతో ఉపాధి కల్పన, సంపద సృష్టి అదనపు కలెక్టర్

- ఆర్థిక స్వాలంబన వైపు మహిళల అడుగులు
- ఘనంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు
- ఆటపాటలతో ఉర్రూతలూగించిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు
- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి) 09 జూలై –** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల చేత.. మహిళల కొరకు నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లా లో ఘనంగా ప్రారంభమయ్యాయి అని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. బుధవారం సమీకృత కలెక్టరేట్లో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాల మొదటి రోజులో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు,మహిళా సంఘ సభ్యులతో కలిసి అదనపు కలెక్టర్ నగేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయోత్సవ సంబరాల ఆవశ్యకత అలాగే నిర్వహణ గురించి దిశా నిర్దేశం చేశారు రాష్ట్ర ప్రభుత్వం కోటి మహిళల్ని కోటీశ్వరులుగా చేయాలన్న సంకల్పంలో భాగంగా... స్వయం సహాయక సంఘాల మహిళలను అన్ని అంశాల్లో సాధికారతపరచడానికి అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా మార్చడానికి అనేక జీవనోపాధి కార్యకలాపాలను అమలు చేయాడానికి ఇందిరా మహిళా శక్తి కార్య క్రమాన్ని ప్రారంభించదన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఇందిర మహిళా శక్తి సంబరాలలో ఆటపాటలతో విస్తృత ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలను అందిస్తూ వివిధ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా లబ్ధి పొందిన మహిళ లను ఆదర్శం గా తీసుకోని జిల్లాలోని అన్ని సంఘాల మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఈ ఉద్దేశ్యం తోనే జరగనున్న ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం... 9వ తేదీన గ్రామస్థాయిలో సమావేశాలను ఏర్పరిచి.. సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 09 నుండి 11 వ తేదీ వరకు జరిగే ఈ సంబరాల్లో. మెదక్ నర్సాపూర్ నియోజకవర్గ వారీగా...వడ్డీ లేని రుణాలు, ప్రమాద భీమా, లోన్ భీమా కి సంబందించిన చెక్కుల పంపిణి, కళాజాత ద్వారా అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సంబరాల్లో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళలు తమ విజయాలను తోటి మహిళలతో పంచుకోవాలని... స్వయం సహాయక సభ్యులు ఆదర్శం గా తీసుకోని ఆర్థిక స్వాలంబన వైపు అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమం లో డిపిఎం యాదయ్య, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి మురళి , ఏ పి ఎమ్ వెంకటస్వామి,. టీ.ఎం.సీ మెప్మా సునీత, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.



# మెదక్ ఎమ్మెల్యే పై ఎస్పీకి పిర్యాదు

- బెదిరింపులకు ఎవరు భయపడరు
- అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు
- మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 09 :** మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కెసిఆర్, కేటీఆర్ హరీష్ రావు లపై అసభ్య పదజాలాలతో అనుచిత వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండించిన మెదక్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మెదక్ ఎమ్మెల్యే రోహిత్ చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని బుధవారం మెదక్ ఎస్పీకి శ్రీనివాసరావు కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతు... మెదక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగిన సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు బిఆర్ఎస్ నాయకులను ఏ విధంగా భయభ్రాంతులకు గురి చేసి ఇబ్బందికర పరిస్థితులను కల్పిస్తున్నాడు. దీనికి పాతినిధ్యం వహిస్తున్న మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు గతంలో కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశాడు, అప్పటి ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఒక ఛానల్ తో మాట్లాడుతూ మరోసారి ఎమ్మెల్యే రోహిత్ రావు కెసిఆర్,కేటీఆర్, హరీష్ రావులపై అసభ్య పదజాలాలతో మరోసారి అనుచిత వ్యాఖ్యలు చెయ్యడాని తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే రోహిత్ రావు తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని ఇలా మాట్లాడం సరికాదని మీరు ఒక ఎమ్మెల్యే ప్రజలకు ఇదేనా సందేశం ఇవ్వడం అని ఆమె హెచ్చరించారు. మీరు ఈ విధంగా మాట్లాడితే బిఆర్ఎస్ నాయకులు బరాబర్ కౌంటర్ ఇస్తారని అన్నారు. మీరు బెదిరిస్తే భయపడడానికి ఇక్కడ ఎవరూ లేరు. ఎన్ని కేసులు పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన మా నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన ఇకపై సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మీరు మర్యాదగా గౌరవంగా మాట్లాడండి మేము సమాధానం చెప్పుతాం అని అన్నారు. మీరు అనుచిత వ్యాఖ్యలు మాట్లాడడం మానుకోండి.





బిఆర్ఎస్ కార్యకర్తలను ఇండ్లల్లో నుంచి గుంజుకు వచ్చి బట్టలూడదీసి కొడుతారు అసభ్యకరమమైన పదాలతో కేసిఆర్ అభిమానుల ను రెచ్చగొట్టే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే రోహిత్ తీరు పై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని మెదక్ ఎస్ పి కి విజ్ఞప్తి చేశారు. ఇట్టి వీడియో క్లిప్పింగ్ ను కొందరు వారి అనుచరులు వాట్సాప్ గ్రూపులలో ట్రోల్ చేస్తున్నారు అని అన్నారు. దీనికి బిఆర్ఎస్ కార్యకర్తలు, కేసిఆర్ అభిమానులు ఖండిస్తుంటే వారిని చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నారు అని ఆమె ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రానికి పదేండ్ల పాటు ముఖ్యమంత్రిగా సేవలందించిన కేసిఆర్ పట్ల ఈ విధంగా మాట్లాడడమే కాకుండా మెదక్ జిల్లాలోని పలు వాట్సాప్ గ్రూపులలో దానిని ఖండిస్తున్నటు వంటి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను, చంపుతామంటూ మెదక్ ఎమ్మెల్యే అనుచరులు అర్ధరాత్రి ఫోన్ లు చేస్తూ నానా హంగామా సృష్టించారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులను బెదిరింపులకు గురిచేస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఏలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగినా అందుకు పూర్తి నైతిక బాధ్యత మెదక్ ఎమ్మెల్యేదే అని అన్నారు. కావున కేసిఆర్ పై అనుచిత వాక్యలు చేసిన ఎమ్మెల్యే పై, కార్యకర్తలను బెదిరింపులకు గురిచేస్తు చంపుతామంటూ బెదిరిస్తున్న వారి అనుచరులపై చట్టపరమైన విచారణ జరిపి కేసులు నమోదు చేయాల్సిందిగా మెదక్ ఎస్పీని కోరారు.వీరి వెంట రామాయంపేట పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, మాజీ కమిటీ చైర్మన్ గంగానరేందర్, న్యాయవాది జీవన్రావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు విశ్వం, కిషోర్ ఆర్కే. శ్రీనివాస్, జయరాజ్ మాయమల్లేశం, మెదక్, హవెలిఘనపూర్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు అంజా గౌడ్, శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు లింగా రెడ్డి, కృష్ణగౌడ్, బట్టిఉదయ్,సాయ గౌడ్, అహ్మద్, రంజా,నారాయణ,ఉమా మహేశ్వర్, సాప. సాయిలు, శ్రీను నాయక్, స్వామి నాయక్, రంజిత్, లక్ష్మణ్, కిరణ్, రంజిత్ లద్దు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

రూరల్ సిఐని అభినందించిన జిల్లా ఎస్పీ



**మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 09 :** రాష్ట్ర స్థాయి పోటీలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి అల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ కు ఎంపిక కావాలని ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు జోనల్ లెవెల్ పోలీస్ మీట్ లో సాంకేతిక పరమైన అంశంలో ప్రథమ స్థానం పొందిన మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏదైనా నేర ఘటనలో నిందితులకు కోర్టులో శిక్ష పడాలంటే సాంకేతిక పరమైన సాక్షాలు చాలా కీలకంగా పని చేస్తాయని పేర్కొన్నారు.మెదక్ రూరల్ సీఐ ని అభినంధించి రివార్డు మంజూరు చేసారు..ఈ కార్యక్రమం లో మెదక్ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణి



**మనోహరాబాద్, జులై 09 ( ప్రజా జ్యోతి )** మండలంలోని పర్కిబండ గ్రామానికి చెందిన పే గ డ రాజు, మూడు నెలల క్రితం గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన రాజుకు బి జె పి రాష్ట్ర ఓ బి సి కార్యవర్గ సభ్యులు ఠాకూర్ లక్ష్మణ్ సింగ్,చొరవతో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, తన నివాసంలో పర్కిబండ పేగడ రాజుకు ఈటెల రాజేందర్ చేతులమీదుగా సీఎం సహాయనిధి 22,500 చెక్కును రాజు కుటుంబానికి బుధవారం ఈటల రాజేందర్, అందజేశారు.

## మత విద్వేషాలను రెచ్చ గొడుతు గిరిజన టిచర్ పై దాడి చేయించిన ఉపాధ్యాయుడు రవి బాబు ను సస్పెండ్ చేయాలి

జెసి, డిఇఓకు విన్నవించిన దళిత, గిరిజన సంఘాలు



**మెదక్ (ప్రజాజ్యోతి)జులై 09:** మెదక్ జిల్లా హవేలిఘనాపూర్ మండలం బూరుగుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్న సోషల్ టిచర్ రవి కుమార్(రవిబాబు) ను తక్షణమే సస్పెండ్ చేయాలని దళిత, గిరిజన సంఘాలు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డిఇఒ రాధాకిషన్ లకు విన్నవించాయి. అనంతరం బూర్గుపల్లి పాఠ శాలను దళిత, గిరిజన సంఘాల బృందం సందర్శించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గొపాల్ నాయక్, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్,జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్, జాతీయ మాల మహనాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామల అశోక్ లు మాట్లాడుతూ.. బూర్గుపల్లి పాఠశాల సోషల్ టిచర్ రవికుమార్ ఎలియాస్ రవిబాబు మాజీ సైనికుడి,దేశభక్తి క్రమశిక్షణ ముసుగులో పాఠశాలలో భారత రాజ్యాంగ స్పూర్తి అయిన లౌకిక వాద స్ఫూర్తికి విరుద్దంగా హిందూ మతొన్మాద కార్యక్రమాలు చేపడుతు ఉపాధ్యాయుల, విద్యార్ధులమధ్య మత విద్వేషాలనురెచ్చగొడుతున్నారన్నారు. పిఇటి టిచర్ ఉన్నప్పటికీ అసెంబ్లీని సోషల్ టిచర్ రవి కుమార్ నిర్వహిస్తు జై హింద్,జై శ్రీ రామ్ అని విద్యార్దులతో అనిపిస్తున్నాడని అరోపించారు. హజరు సమయంలో సైతం ప్రజెంట్, యస్ కు బదులు జై హింద్,జై శ్రీ రామ్ అని విద్యార్థులతో హిందూ మతోన్మదాన్ని రెచ్చగొడుతున్నాడని వివరించారు. దీనిని ప్రశ్నించి జై భీమ్ కూడా అనాలని చర్చించిన ఇంగ్లీషు టీచర్ నరెందర్ నాయక్ పై దేశ ద్రొహిగా ముద్రవేసి పాఠశాలలో జరుగుతున్న చర్చలను బిజెపి,బిజెవైయం నాయకులకు చెప్పి పాఠశాల పై రవికుమార్ దాడి చెయించి, ధర్నా చేయించా డన్నారు.కనుక రవికుమార్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన టీచర్ పై బిజెపి,బి జెవైఎం నాయకుల పిర్యాదుకు డిఇఒ జారి చేసిన షోకాజ్ ను ఉపసంహరించుకోవాలని కోరారు. మనువాదాన్ని కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతున్న రవికుమార్ ను సస్పెండ్ చేసి ఎస్సీ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరారు.పాఠశాలలో మత కార్యక్రమాలను, మతోన్మాద దుండగులు వచ్చి ఉపాధ్యాయుల పై దాడి చేయకుండా వారి ప్రవేశాన్ని ఆరికట్టాడానికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు.జై భీమ్ ప్రతిజ్ఞ నేరం కాదన్నారు..



## దోమల మందు పిచికారీ చేయించిన తాహేర్ అలీ



**పరిగి, జూలై 09 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు ఖాన్ కాలనీలో దోమల నివారణ చర్యలో భాగంగా మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య సూచన మేరకు ఖాన్ కాలనీలోని పలు ఏరియాలో మాజీ కౌన్సిలర్ సమీన మీర్ తాహేర్ అలీ దగ్గర వుండి దోమల మందు పిచికారీ చేయించారు. అనంతరం తాహేర్ అలీ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తలు తీసుకోవాని అన్నారు. దోమల మందు పిచికారీ చేయడంతో దోమలు నివారించబడి వాటి వలన ప్రజలకు వచ్చే వ్యాధులు మలేరియా, డెంగు చికెన్ గునియా అలాగే ఫైలేరియా వంటి వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని తెలిపారు. అదేవిధంగా ఇంటి పరిసరాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా చూసుకోవాలని, మురుగు నీరు నిలువ వుండకుండ చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ భాయ్, ఖదీర్, ఛోటు భాయ్, ఆదిల్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**పరిగి, జూలై 09 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ పరిధిలోని తొమ్మిదవ వార్డులో టి లలితకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో ఇంటి నిర్మాణానికి గురువారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్లాక్ బ్లాక్ వన్ అధ్యక్షులు సిద్ధాంతి సారథి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యూబ్, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ కృష్ణ కుడుముల వెంకటేష్, చిన్న నరసింహులు, ఆంజనేయులు, కుడుముల యాదయ్య, ఘనముని శ్రీనివాస్, రాజేందర్, మైపాల్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

– మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి



**తాండూర్ జులై 9 ప్రజాజ్యోతి :** ఈనెల 14న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ వీరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, బీఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఈ నెల 14న ఉదయం 11:00 గంటలకు తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి నివాసం వద్ద గల పార్టీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై సమగ్రంగా చర్చించనున్నట్లు సమాచారం. గ్రామ, వార్డు స్థాయిలో పార్టీ బలోపేతం కోసం తీసుకోవల సిన చర్యలు, బూత్ కమిటీల ఏర్పాటు, ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరగనుందని చెప్పారు. ఇట్టి సమావేశానికి పార్టీ ముఖ్య నాయకులు, అన్ని గ్రామాల కార్యకర్తలు తప్పకుండా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

## రోడ్డు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 9(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని 19వ డివిజన్, కాలనీలోని సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్ర దించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఆగం పందు ముదిరాజ్, న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి , సీతారాం రెడ్డి, మాధవరెడ్డి, కమీట నారాయణ, యుద్ధం రెడ్డి, సత్తిరెడ్డి, ఆగం శేఖర్ ముదిరాజ్, శంకర్ రెడ్డి, మంగాలీ అశోక్, గోపాల్ రెడ్డి, లచ్చిరెడ్డి, కమ్మెట జీతయ్య, సి హెచ్ జితయ్య, జితేందర్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, బొంగుల నవీన్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని జూలై 9న ఏర్పాటుచేసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

– సుందరయ్య పార్క్ నుంచి ఇంద్ర పార్క్ వరకు ర్యాలీ

– పాల్గొన్న బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, జులై 09 (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా కలిసి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ టియు కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ, సుందరయ్య పార్క్ నుంచి భారీ ఎత్తున అన్ని యూనియన్ నాయకులు కార్మికులు, మహిళలలు, అధిక సంఖ్యలో పాల్గొని ఇంద్ర పార్క్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. కార్మికులకు ఎలాంటి నష్టం జరిగిన సహించేది లేదని నిత్యం కార్మికులకు కావలసిన అన్ని వసతులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం కార్మికులను మోసం చేయడానికి కొత్త కోడ్లను తీసుకొస్తుందని వెంటనే కేంద్రం స్పందించి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని లేనిపక్షంలో కార్మికులమంతా కలిసి ఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర ధర్నా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాలు, జీడిమెట్ల కస్టర్ కమిటీ, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల కపట ప్రేమ

– దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజవంతం
– తాండూర్‌లో భారీ నిరసన ర్యాలీ
– కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి
– సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్







**తాండూర్ జులై 9ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కపట ప్రేమ కనబరుస్తుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె శ్రీనివాస్ విమర్శించారు. నేడు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తాండూర్ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. బుధవారం రోజు తాండూర్ పట్టణంలో దొడ్డి కొమరయ్య పార్క్ నుండి శాంత్ మాల్ తియేటర్, భద్రేశ్వర స్వామి దేవాలయం,గాంధీ చౌక్,ఇందిరా చౌక్, బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లు, పెట్టుబడిదారుల కోసం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించి కార్మికులకు కనీస వేతనంగా రూ 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు కూడ నేడు ముప్పు ఏర్పడిందని గుర్తు చేశారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చారని విమర్శించారు. 8 గంటల నుంచి 12 గంటల పని గంటలకు పెంచి కార్మికులతో వెట్టిచాకరి చేయించుకునే కుట్ర జరుగుతుందన్నారు. చట్టాలు అమలు చేయని యాజమాన్యాలకు శిక్షలు తగ్గించడం కార్మిక శాఖను పూర్తిగా ఫెసిలిటెట్ విభాగంగా మార్చడం స్కీం వర్కర్లను కార్మికులకు గుర్తించకుండా వెట్టి చేసే విధంగా లేబర్ కోడ్ లను రూపొందించారని విమర్శించారు. కార్మికులు హక్కుల కోసం కనీసం సమ్మె చేయలేని పరిస్థితులను తీసుకరావడం నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలను రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజలు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యు మల్కయ్య, సిఐటియు తాండూర్ డివిజన్ నాయకులు కృష్ణ, అంబరప్ప, నర్సిములు, షబ్బీర్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బాలమణి, భేబి, రామంజమ్మ, రాజేశ్వరి, విజయలక్ష్మి, జయంతి, సంధ్యారాణి, సరస్వతి, సుధారాణి, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఏఎన్ఎంలు భారతి, మల్లమ్మ,ఈసీ ఏఎన్ఎం సుమలత,శాంత, ఆశ వర్కర్స్ అరుణ, రాములమ్మ, మంగమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపల్ కార్మికులు శ్రీనివాస్, చందు, శామప్ప, బిచ్చప్ప, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి పొందెందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్





**కూకట్ పల్లి, జులై 09 (ప్రజా జ్యోతి) :** మహిళలు అన్ని రంగాలలో స్వయం ఉపాధి పొందెందుకు వారికి తగిన ఆర్థిక సహాయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ ఇందిరా మహిళ శక్తి వేడుకలలో భాగంగా పాపిరెడ్డి నగర్ లోని శ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలో జీహెచ్ఎంసీ పీఓ రాజశేఖర్ ఆధ్వర్యంలో సీఓ సుజాత ఎంటమాలజీ ఏఈఓ తేజస్విని సమక్షంలో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య పాపిరెడ్డి నగర్ పరిధిలోని స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు డీఎఫ్ఎల్ టీవీ పద్మ, ఉట్ల శోభా రాణి, సభ్యులతో జరిపిన సమావేశంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలని దృక్పథంతో వడ్డీ లేని రుణాన్ని ఒక మహిళకు ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు, ప్రతి ఒక సంఘానికి ఒక లక్ష నుండి రూ.20 లక్షల వరకు ఇచ్చి వివిధ వ్యాపార వృ త్తుల్లో కొనసాగి స్వయం ఉపాధిని పొందేలా ఈ ఇందిరా మహిళా శక్తి పథకం ఉపయోగపడుతుందని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఇదే విషయమై పీ రాజశేఖర్ పూర్తిగా వివరించారని, ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఈ వర్షాకాలంలో దోమల నివారణకు సంబంధించి ఏంటమాలజీ సూపర్వైజర్ నరేష్ చాలా చక్కగా సభ్యులకు వివరించారని, మన ఇంటి ఆవరణలో కాని ఇంట్లో కాని అపరిశుభ్రమైన నీటి నిల్వలను ఉంచకూడదని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని, అధికారులను మహిళలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, యాకయ్య,(ఆర్పీలు) రాణి, స్వాతి, స్వర్ణలత తదితరులు పెద్ద సంఖ్యలో మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే సహించేది లేదు

– కల్తీ కల్లు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి – ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 09 (ప్రజా జ్యోతి) :** శంషిగుడా, హైదర్ నగర్ పరిసర ప్రాంతాలలో గత ఆదివారం నుండి స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంత మంది అస్వస్థతకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, బాధితులు ఇంకా ఎక్కువ ఉండవచ్చు అనే అనుమానంతో ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి సాయి చరణ్ కాలనీ పరిసర ప్రాంతాలలో పర్యటించి, స్థానికులతో మాట్లాడి గత రెండు మూడు రోజులనుండి కల్లు తాగి వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు ఉన్న బాధితులను గుర్తించి వారి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించి, వారిని వెంటనే నిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న కల్లు దుకాణాలలో కల్లు తాగిన కొంతమందికి అదే రోజు ఎలాంటి అనారోగ్య లక్షణాలు లేకపోయినా, మరుసటి రోజు ఉదయం నుంచి వారిలో ఒక్కొక్కరికి అనారోగ్య సమస్యలు బయటపడ్డాయి అని అన్నారు. వారికి బీపీ పడిపోవడం, వాంతులు, విరేచనాలు, వంటి లక్షణాలతో అస్వస్థతకు గురవ్వడంతో హాస్పిటల్ కు తరలించడం జరిగిందని అన్నారు. అస్వస్థతకు గురైన రోగులకు తెలంగాణ ప్రభుత్వం నిమ్స్ లో ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించింది కాబట్టి కొంతమంది అవగాహన లేక సమస్య గురించి సమాచారం తెలియని రోగులను గుర్తించి వారిని నిమ్స్ హాస్పిటల్ కు తరలించామని అన్నారు. ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని, నిందితులు ఎవరైనా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. చాలామంది నిజాయితీగా వ్యాపారం చేసేవారు కూడా ఉన్నారని, ఒక్కరూ చేసిన తప్పుకు అందరిని నించించడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, లక్ష్మమ్మ, శివ, బాబు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

– ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలి – సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

– కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలి – ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి





**చేవెళ్ల జూలై 09(ప్రజా జ్యోతి) :** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షకులకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన చట్టాలను, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన అఖిలభారత సార్వత్రిక సమ్మెలో భాగంగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారి దిగ్బంధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపైన రైతులపైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తు నాలుగు కోడ్ లుగా చేసి కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 29 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు అప్పచెప్పుతున్నాడని వాపోయాడు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని పేదరికం పెరిగిపోతుందని రైతుల ఆకలి చావులు ఆగటం లేదని మరి దేశం ఎలా వెలిగిపోతుందో ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి మాట్లాడుతూ... కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగ కార్పొరేషన్ పునరుద్ధరించాలని కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, సుభాన్ రెడ్డి 4 మండలాల కార్యదర్శులు ఏం సత్తిరెడ్డి, కే శ్రీనివాస్, సుధీర్, శ్రీశైలం, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మీనాక్షి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, బిఓసి జిల్లా నాయకుడు జె శ్రీనివాస్, బోనాల ప్రభాకర్, యాదగిరి, లలిత, అనెక్స్ గ్లాస్ కంపెనీ కార్మికులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పి.రామదాసు గౌడ్ నియామకం



**కుత్బుల్లాపూర్ జులై 9(ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి. రామదాసు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామదాసు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ఎల్ల వేళలా కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన పిసీసీ అధ్యక్షులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియాజేశారు.

## స్వచ్ఛందంగా రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చెయ్యండి

– బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్ పల్లి, జులై 09 (ప్రజా జ్యోతి) :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాలలో భాగంగా మేరా యువభారత్ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9 :30 నిమిషాలకు రక్తదాన శిబిరంను ఆల్విన్ కాలనీ డివిజన్, భూదేవిహిల్స్ కాలనీ, ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ,ఎన్ రామచందర్ రావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువమోర్చా ప్రబారి కాసం వెంకటేశ్వర్లు యాదవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సేవెళ్ల మహేందర్ విచ్చేస్తున్నారు అన్నారు. కావున రక్తదానం ప్రాణదానం అనే మహోత్తర కార్యక్రమంలో పాల్గొని ప్రాణదాతలు కావాలని యువతను కోరుతున్నాను అన్నారు. అలాగే బిజెపి నాయకులు కార్యకర్తలు నరేంద్ర మోడీ అభిమానులు, రామచందర్ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ శిరీష బాబురావు



**కూకట్ పల్లి, జులై 09 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని 15వ ఫేజ్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజ్ అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ శిరీష బాబురావు శంకుస్థాపన చేశారు. అనంతరం కార్పొరేటర్ శిరీష బాబురావు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తాం అని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎన్ విరామ్ ప్రసాద్, వెంహెచ్ వెంకటరాజు, జీవానందం, శ్రీనివాస్, సత్యనారాయణ స్థానిక నాయకులు భాస్కర్, సుశీల్, అనిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శిరిడి సాయి మందిరంలో సాయి సచ్చరిత్ర పారాయణం

జగిత్యాల టౌన్,జూలై 9, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డు లోని శ్రీ శిరిడి సాయి మందిరంలో ప్రతి సంవత్సరం మాదిరిగా గురు పౌర్ణమి పురస్కరించుకొని 108 మంది భక్తులచే, సాయి సచ్చరిత్ర పారాయణం నిర్వాహకులు ఏర్పాటు





చేశారు.అందులో భాగంగా ఉత్సవ మూర్తికి బుధవారం రోజున సహస్ర కమలార్చన, డైమండ్ కలకండ (నవ్వాత్ ) అభిషేకం చేశారు. గురువారం రోజున స్వామికి పంచామృత అభిషేకం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ప్రముఖ పౌరాణిక పండితులు, బ్రహ్మశ్రీ, సభాపతి,తిగుళ్ల విష్ణు శర్మ,ఆలయ అర్చకులు వేణుమాధవాచార్య, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు డాక్టర్ సతీష్ కుమార్,నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, రామకిషన్ రావు,తవుటు రవిచంద్ర, చిలకమారి గంగాధర్, యాదగిరి మారుతీరావు, కడలి రామకృష్ణారావు, భక్తులు మాతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు ఉద్యోగుల విధుల బహిష్కరణ

### కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు

జగిత్యాల్ టౌన్,జూలై 9, (ప్రజాజ్యోతి)
దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల న్నింటిని ప్రైవేటీకరించే దిశగా అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ, ఉత్తరప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు సంఘీ భావంగా, జాతీయ విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు జులై 9 బుధవారం రోజున దేశవ్యాప్త విద్యుత్ ఉద్యోగులవిధుల బహిష్కరణ






పిలుపునిచ్చింది.ఇందులో భాగంగా జగిత్యాల విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి సర్కిల్ ఆఫీస్ లో విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమం లొ చైర్మన్ జి. చేరాలు కన్వీనర్ ఆరుముల్ల ప్రసాద్ కొ-చైర్మన్ యన్.రామ్ జి,కొ-కన్వీనర్ పి. వరుణ్ కుమార్ జాయింట్ సెక్రటరీ ఆంజనేయులు, ఓసి,బిసి, ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్స్ పలు కార్మిక సంఘాల నాయకులు, విద్యుత్ ఉద్యోగులందరు పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటీకి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని



కొడిమ్యాల,జూలై 09,(ప్రజాజ్యోతి):
మండలం తిప్పాయపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని చిర్ర శృతి బాసర లోని ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడంతో పాఠశాల కమిటీ చైర్మన్ పుష్పలత,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుని తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు విద్యార్థిని అభినందించారు.

## ఆసక్తితో సాధన చేస్తే గెలుపు మనదే

### సిద్ధార్థ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ అజితా రావు

జగిత్యాల్ టౌన్,జూలై 9, (ప్రజాజ్యోతి)
జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమి ఆధ్వర్యంలో బుధవారం రోజున విద్యార్థిని విద్యార్థులచే డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ అజితా రావు మాట్లాడుతూ డ్రాయింగ్ చేయడం వలన మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది




ఒత్తిడి తగ్గుతుంది ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సృజనాత్మకతను పెంచడానికి సహాయపడుతుంది డ్రాయింగును రోజు చేయడం ద్వారా మీరు మీలోని కళాకారుడిని కనుగొనవచ్చు మీ సృజనాత్మకతను ప్రపంచంతో పంచుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్ రావు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతి మాత ఆలయంలోఆషాడమాస మూలనక్షత్రం సందర్భంగా అమ్మవారికి శాకాంబరీఅలంకరణ ,గోరింటాకు ఉత్సవం

### అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

### దేశంలోని ప్రజలు,జవానులు, రైతులుఅందరూసుఖసంతోషాలతో ఉండాలని పూజలు

జగిత్యాల అర్బన్,జులై09, ప్రజాజ్యోతి:
జగిత్యాల జిల్లా లోని నూకపెల్లి అర్బన్ కాలనిలో కోలువై ఉన్న సరస్వతి దేవి ఆలయంలో ఆషాడ మాసం మూలా నక్షత్రం సందర్భంగా బుధవారం రోజున నూకపల్లి సరస్వతినగర్, ఇందిరమ్మ అర్బన్ కాలనీ లో కొలువై ఉన్న శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి దేవిఆలయంలో అమ్మవారికి శాకాంబరీ(వివిధ రకాల కూరగాయలతో) అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. రైతుల సంక్షేమము జవాను కుటుంబాలు ప్రజలు అందరూ దేశంలోని ప్రజలు అందరూ ఆయు ఆరోగ్యాలుగా ఉండాలని సుభిక్షంగా పాడిపంటలు పండి రైతుల కండ్లలో ఆనందం విరియాలని విద్యార్థులకు విద్యార్థిని విద్యార్థులకు చదువు అబ్బాలని ఉదయము 11 గంటలకు లోక కళ్యాణార్థం సరస్వతి హెూమమును నిర్వహించారు. ఆషాడ మాసం సందర్భంగా మహిళలచే గోరింటాకు ఉత్సవము జరిపారు. ఈ గోరింటాకు విశిష్టతను ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మి నరసింహారావు వివరిస్తూ ఆషాఢమాసంలో ఔషధాల గోరింటాకు ఆషాఢమాసంలో అతివల అరచేతిలకు, కాళ్ళకు గోరింటాకు పెట్టుకుంటే ఐదోతనమని ముత్తైదువుల నమ్మకం. కొత్తగా పెళ్ళయిన యువతులు ఈనెలలో గోరింటాకు పెట్టుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. శుభసూచకమని వివాహాలు, వివిధ శుభకార్యాలయాలకు అరచేతుల నిండా గోరింటాకు పెట్టుకుంటారు. పాదాలకు పారాణీ, అరచేతులకు అలంకరణగా గోరింటాకు సుపరిచితమే. తొలకరి ఆరంభం ఆషాఢమాసం కావడంతో గోరింటాకు చిగురిస్తుంది. లేతగోరింటాకు కోసి మెత్తగా రుబ్బి పెట్టుకుంటే బాగా పండుతుంది. పెళ్ళికాని అమ్మాయిలకు ఎర్రగా పండితే మంచిమొగుడొస్తాడని నానుడు. ఈ గోరింటాకు ఎర్రగా పండి శరీర ఛాయల నుంచి కళ్ళకు ఇంపుగా కనిపిస్తాయి. ఆషాఢమాసంలో దొరికే గోరింటాకు లేలేతగా ఉండి శరీరంలో రసం త్వరగా ఇంకి చేతులు, కాళ్ళు ఎర్రగా పండుతాయి.ఔషధాల గోరింటాకు గోరింటాకులో సౌందర్య సాధనంగానే కాక ఔషధ గుణాలు కూడా కలిగి ఉంటుంది. కాళ్ళు, చేతులు అధికంగా నీటిలో నానడం వల్ల పుండ్లు పడుతుంటాయి. నువ్వుల నూనెలో గోరింటాకు వేసి మరిగించి తలకు రాసుకుంటే తలనొప్పి, వెంట్రుకలు తెల్లబడడం తగ్గుతుంది. ఆయుర్వేదంలో గోరింటాకును చర్మరోగాలకు, కాలేయ రోగాలకు, నోటిపూతకు, గనేరియా వంటి రోగాలకు వాడతారు. కీళ్ళనొప్పులు, వాపు ఉన్నవారు గోరింటాకు నూనె పైపూతగా వాడితే మంచిగుణం కనబడుతుంది. గోరింట చెట్టు ఆకును రుబ్బి దానిని





కాలిగోళ్ళు, చేతిగోళ్ల చుట్టూ పెట్టుకొని రెండు, మూడు గంటలు నాని ఆరిన తరువాత తీసివేస్తే అది ఎర్రగా పండుతుంది. ఆ విధంగా ఆ ఆకును గోళ్లకు పెట్టుకోవడం వల్ల ఆకురసం గోళ్లు పుచ్చి పోకుండా, పాదై పోకుండా, గోళ్లకు, వేళ్లకు ఏ విధమైన అంటు వ్యాధులు సోకుండా రక్షిస్తుంది. (గోర్ల అంతట) గోర్ల చుట్టూ పెట్టుకునే ఆకు కాబట్టి దానిని గోరంటాకు, గోరింటాకు అన్నారు. అందుకే మన జీవన విధానంలో దానిని ఒక ఆచారంగా సంప్రదాయంగా ప్రవేశపెట్టి ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేశారు. ఈ పద్ధతి కూడా ప్రకృతి కనుగుణంగా వాతావరణ పరిస్థితుల కనుగుణంగా ప్రవేశపెట్టడంలోనే హిందువుల వైజ్ఞానిక దృక్పథం తేట తెలమౌతుంది.శ్రావణ భాద్రపద మాసాలు వర్షఋతువులు వర్షాలు బాగా కురవడం వల్ల స్త్రీలు తమ తమ పనులన్నిటినీ ఆ నీళ్లల్లో నానుతూ చేసుకోవలసి వస్తుంది. అంతేగాక నిత్యమూ ఇంటి పనులు, వంట పనులు, పాత్రలు తోమడం, బట్టలుతకడం, ఇల్లలకడం వంటి పనులన్నీ నీళ్లలోనే చేసుకుంటూ ఉండడం వల్ల కాలిగోళ్లు, చేతిగోళ్లు పుచ్చిపోయి రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. వాటి నుండి కాపాడుకోవడానికి ముందు జాగ్రత్తగా గోరింటాకు పెట్టుకునే ఆచారం ప్రవేశపెట్టారు. వర్ష ఋతువుకు ముందు వచ్చే ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకుంటే గోళ్లు పుచ్చిపోయి పిప్పిగోళ్లు అయ్యే ప్రమాద ముండదు. తరువాత భాద్రపద బహుళ తదియ, ఉండ్రాళ్ల తద్ది పండుగ-ఆశ్వీయుజ బహుళ తదియ అట్లతద్ది పండుగ. ఈ పండుగ రోజులలో తప్పనిసరిగా ముఖ్యంగా స్త్రీలు గోరింటాకు పెట్టుకోవాలని నియమం ఏర్పాటు చేశారు. ఒకసారి వర్ష ఋతువు ముందు, మరోసారి వర్షఋతువు మధ్యలో ఇంకోసారి వర్ష ఋతువు అనంతరం ఇలా మూడు పర్యాయాలు ఈ గోరింటాకు పెట్టుకుంటే ఆరోగ్యకరమని చెప్పారు. హిందువుల ఆచారాలు ఎంత వైజ్ఞానికంగా ఆరోగ్య ప్రధంగా ఉన్నాయో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ మూడు పర్యాయాలే పెట్టుకోవాలనే నియమం లేదు. అవకాశం ఉన్నప్పుడు అవసరం అయినప్పుడు దీనిని పెట్టుకుంటూ ఉండవచ్చు.క్రిముల బారి నుండి గోళ్లను రక్షించడమే దీని ముఖ్య ఉద్దేశ్యమైనప్పటికీ ఎర్రగా పండి అత్యంత ఆకర్షణీయంగా అందంగా ఉండడం వల్ల కూడ ఒక సౌందర్య సాధనంగా కనిపిస్తుంది.తెల్లని జుట్టును కూడా నల్లబరిచే ఔషదగుణం గోరిం టాకులో ఉన్నదని ఇటీవల శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. గోరింటాకు పొడిని నూనెలో కలిసి వడకట్టి ఆ నూనెను తలకు రాసుకుంటే తెల్లజుట్టు కూడా నల్లబడుతుంది. కళ్ల మంటలు తగ్గుతాయి. ఒక టీ స్పూను గోరింటాకు పొడిని నిమ్మరసంతో కలిపి ప్రతి రోజూ త్రాగితే రక్తం శుభ్రపడి చర్మంలో మెరుగు వస్తుంది. కాళ్ల పగుళ్లను తగ్గించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది. కృత్రిమ గోరిటాకు పొడిని వాడటం కంటే సహజమైన గోరింటాకును వాడటం ఎంతైనా మేలు అని విచ్చేసినటువంటి మహిళలకు వివరంగా తెలిపారు.
ఈ కార్యక్రమం లో భాగంగా విచ్చేసినటువంటి మహిళలు భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి ఆలయంలో విచ్చేసినటువంటి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి సుమారు 200 మందికి పైగా మహిళలు భక్తులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీబండారి కమలాకర్ రావు ఆలయ కమిటీ సభ్యులు ఓల్లపు గంగమల్లు. ఎల్లాల రామగోపాల్ రెడ్డి, ఎలిమల్ల సత్తయ్య, గంప రాములు చకినం ప్రసాద్, బోనగిరి సురేష్,బండారి వేణుగోపాలరావు, దశరథం, తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో కార్మిక సంఘాల ర్యాలీ

చొప్పదండి, జూలై 9 (ప్రజా జ్యోతి):
దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు చొప్పదండిలో సార్వత్రిక సమ్మె విజయవంతమైంది.
ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ, అనంతరం సభ నిర్వహించారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నదని అన్నారు. అదేవిధంగా దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం దారుణమన్నారు. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19, 21 ,21, 24, 29 కి విరుద్ధమైనదని, కోడ్స్ అమలు జరుగుతే కార్మిక సంఘాలు ఏర్పాటు కష్టతరం అవుతుందని చెప్పారు.కార్మికుల సమిష్టి బేర సారాలు, శక్తి నిర్వీర్యం చేయబడుతుందని, ఉద్యోగ ఉపాధి భద్రత కోల్పోతారని తెలిపారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.పనిభారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ లురద్దు చేయాలని సమ్మె



చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా బీజేపీ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని, లేనియెడల రానున్న రోజులలో సిఐటియు ఇతర కార్మిక సంఘాలను కూడగట్టుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారంపల్లి నాగభూషణం, కార్యదర్శి కృష్ణ హరి, హమాలీ యూనియన్ మండల కార్యదర్శి గంగిపల్లి కుమార్, శ్రీనివాసు, వద్లూరు అంజయ్య, కొత్తూరు లక్ష్మి, మురళి ,నరసింగం, మల్లేశం శేఖర్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి




కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 9
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని సిఐటియు మండల అధ్యక్షుడు అంబాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు అనంతరం సూపర్డెంట్ కు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ వైస్ ఎంపిపీ జూకంటి శిరీష కలవేని గట్టయ్య తాండ్ర శారద వివిధ గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారుజ

## ప్రభుత్వ పథకాలు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలి

### మండల బీఆర్ఎస్ నాయకులు

కొడిమ్యాల,జూలై 09,(ప్రజాజ్యోతి):
ప్రభుత్వ పథకాలు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.బుధవారం



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి చెక్కులు అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొత్తూరి స్వామి,గడ్డం లక్ష్మారెడ్డి,రాచకొండ చంద్రమోహన్,మహిళ నాయకురాలు గాదె స్రవంతి,ప్యాక్స్ చైర్మెన్ రాజేందర్,రొడ్డ శరత్,నరేందర్ రెడ్డి,స్వామి,మల్లేశం,తిరుపతి,రమేష్,హరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రక్షణ,సంక్షేమం కొరకు ప్రభుత్వం పనిచేస్తుంది

జగిత్యాల్ టౌన్,జూలై 9, (ప్రజాజ్యోతి)
జగిత్యాల జిల్లా కేంద్రంలోని సుమంగళి గార్డెన్స్‌లోమంగళవారం జరిగిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా తృతీయ మహాసభలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ



సందర్భంగా మీడియా అనేది ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే గొంతుకని, జర్నలిస్టుల రక్షణ, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని, జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, హౌసింగ్ పథకాలు,గుర్తింపు కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.

## లేబర్ కోడ్స్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి


వీణవంక జులై 09:(ప్రజాజ్యోతి)
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం వీణవంక మండల కేంద్రంలో సిఐటియు కార్మికుల ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి బ్యాంక్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి. 29 చట్టాలను పాత పద్ధతిలో యధావిధిగా కొనసాగించాలని అలాగే రోజుకు 12 గంటల సమయం పని దినంగా కాకుండా పాత పద్ధతిలోరోజుకు 8 గంటల సమయంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ధోరణి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు. కేంద్ర



ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ లను రద్దు చేయాలి.పాత పద్ధతులను చట్టాలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ జిల్లా కమిటీ సభ్యులు సండే సదయ్య, సిఐటియు కో కన్వీనర్ వెంకటేష్,తడి గొప్పల రాజయ్య,హమాలి కార్మికులు మంత్రి రవి,నకిర్త ఓదెలు, యార రమేష్,బండి ఐలయ్య, సమ్మయ్య,సామ రాజేందర్, కోలుపుల రాజేష్, సదయ్య,శంకర్ కార్మిక సంఘాల నాయకులు 60 మంది పాల్గొన్నారు.

## మోట్లపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 9
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో గల గ్రామపంచాయతీలో శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి కోఆర్డినేటర్ పనింద్ర ఆధ్వర్యంలో బుధవారం



రోజున ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ సిబ్బంది కుమార్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకై కథం తొక్కిన కార్మికులు

- హక్కులను సాధించుకోవాలంటే పోరాటాలే సరైన మార్గం
- సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్
- కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి
- కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శీను
- జీవో నెంబర్ 282 రద్దు చేయాలి
- సిఐటియు మండల కార్యదర్శి వష పొంగు వీరన్న

తిరుమలాయపాలెం, జూలై 9, ప్రజా జ్యోతి :

హక్కుల సాధనకై కథం తొక్కిన కార్మికులు, హక్కులు సాధించుకోవాలంటే పోరాటాల తప్ప కార్మికులకు వేరే మార్గం లేదని, పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లేనని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్(సీఐటీయూ) జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ కార్మికులకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుమలాయపాలెం మండలంలో సమ్మెను విజయవంతం చేశారు. అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ మండలంలోని ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసుల మీదుగా సెంటర్ వరకు చేరుకున్న తర్వాత, ఖమ్మం - వరంగల్ ప్రధాన రహదారిపై దాదాపు రెండు గంటలపాటు బెటాయించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల కార్యదర్శి వశపొంగు వీరన్న అధ్యక్షతన జరిగింది. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఈ సార్వత్రిక సమ్మె దేశవ్యాప్తంగా



విజయవంతమైనట్లు ఆయన తెలియజేశారు. అత్యంత ఉత్సాహభరితంగా కార్మికులు సమ్మెలో పాల్గొన్నారని, తమ హక్కుల కోసం పోరాటాలకు రావడానికి కార్మికుల సిద్ధమవుతున్నారని ఈ సమ్మె ద్వారా తెలుస్తుందని ఆయన అన్నారు. ఈ సమ్మె ముఖ్య డిమాండ్స్ నెరవేరేవరకు పోరాటాలు ఆగవని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భవిష్యత్తులో నిర్వహించే పోరాటాల్లో కార్మికులు అందరూ పాల్గొని తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధిక ధరలను తగ్గించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి వశపొంగు వీరన్న మాట్లాడుతూ కార్మికుల పనిగంటలు పెంచే దానికి తీసుకువచ్చిన జీవో నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు చికాగొ నగరంలో పోరాటం తో ఎనిమిది గంటల పని వచ్చిందని ఇప్పుడు ప్రభుత్వాలు దానిని మార్చి మళ్ళీ 10 గంటల పనిని తీసుకొస్తున్నారని, ఇది కార్మికులకు సరైనది కాదని వెంటనే వెనక్కి తీసుకోపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. సార్వత్రిక సమ్మె కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు, సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, ఐద్వా జిల్లా నాయకురాలు సుగుణమ్మ, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు గాదె వరుణ్, పాల్గొని ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్, యూనియన్ నాయకులు షేక్ బషీర్, ఎన్ రాము, అంగన్వాడీలు సారిక, శ్వేత, గీత, స్వరూప, జయమ్మ, అప్పమ్మ, మంగతాయి, మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ, ఉపేంద్ర, ఉప్పమ్మ, ఆశాలు మోటమర్రి నాగేంద్ర, లతా, సైదమ్మ, గ్రామ దీపికలు మెట్టు స్వరూప రాణి, రాంబాయి. బిల్డింగ్ వర్కర్స్ పల్లి రమేష్, కోడి లింగయ్య, హమాలీలు అశోక్, లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొలిచలం స్వామి నెరసుల వెంకటేష్, రైతు సంఘం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు, లింగస్వామి, నాయకులు పప్పుల ప్రసాద్, పప్పులు ఉపేందర్, సుమారు 400 మంది తదితరులు పాల్గొన్నారు.

## చిమ్మపూడిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

### పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ప్రజా ప్రభుత్వం

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

ఇందిరమ్మ ఇళ్ల పథకంతో ప్రజా ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతరావు అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు చిమ్మపూడి, గ్రామానికి 71 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడిలో



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సొంతిల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని పేర్కొన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తీరిసాల వెంకటేశ్వర్లు, మండల సమన్వయ కమిటీ సభ్యులు పూర్ణచంద్రరావు, గ్రామ శాఖ అధ్యక్షులు జోనుబోయిన పాపయ్య, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోటేరు నర్సిరెడ్డి నాగళ్ళ పుల్లయ్య,కాసిన్ని శ్రీను దొంతు వెంకన్న పావురాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ దశరథ గంగమ్మ, గ్రామ కార్యదర్శి ఉదయ్,హౌసింగ్ ఏఈ, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మిత్రపక్షమైన సిపిఐ పార్టీ నాయకులు మొదలగువారు పాల్గొన్నారు

## ఈవో పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

పాల్వంచ. (టౌన్), జులై. 9(ప్రజాజ్యోతి)

.పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భూములను కాపాడే ప్రయత్నంలో భాగంగా అల్లూరి జిల్లా పురుషోత్తంపట్నంలో ఉన్న 890 ఎకరాల దేవాలయ భూములపై జరుగుతున్న ఆక్రమణలను ఆపేందుకు వెళ్లిన భద్రాచలం ఈవో శ్రీమతి రమాదేవి పై దాడి జరగడం తీవ్రంగా ఖండిస్తున్నాం
మహిళా అధికారిపై దాడికి పాల్పడటం సిగ్గుచేటు. దేవాలయ భూములను ఆక్రమించిన వారు, ప్రభుత్వ అధికారులపై ఇలా దాడికి తెగబడటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ దాడికి బాధ్యులైన వారిపై వెంటనే హత్యా యత్నం కేసు నమోదు చేయాలి.
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలన వల్లే ఈరోజు భద్రాచలం దేవస్థానానికి చెందిన భూములు ఆ రోజుల్లో



ఆక్రమణలకు గురయ్యాయని , తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులు ఈ భూములను రికవరీ చేయాలనే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొంది.
ఈవో గారు గతంలోనూ ఈ భూముల రక్షణ కోసం అనేకసార్లు పురుషోత్తంపట్నం వెళ్లిన సందర్భాలలో కూడ దాడి ప్రయత్నాలు జరిగాయి. అయిన ప్రభుత్వం స్పందించకపోవడం ఈ నిర్లక్ష్యానికి నిదర్శనం.
ఇప్పుడికైనా వెంటనే తెలంగాణ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చించి భద్రాచలం దేవస్థాన భూములకు శాశ్వత రక్షణ కల్పించే చర్యలు తీసుకోవాలి.
ఇకనైనా తెలుగు రాష్ట్రాల్లో హిందూ దేవాలయ భూములకు సరైన రక్షణ కల్పించాలి. కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేయకుండా, దేవాలయాల భూములు కాపాడే బాధ్యత ప్రభుత్వాలదేనని గుర్తిస్తే బాగుంటుంది. ప్రజలు ఆగ్రహించక ముందే ప్రభుత్వ లు ఈ సమస్య పరిష్కరించాలని లేనియాడల హిందూ దేవాలయ భూముల రక్షణకు హిందూవుల పోరాటం తప్పదని ఈ పోరాటంకు బీజేపీ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.
హిందూస్తాన్లో హిందూ దేవాలయ భూములకు రక్షణ కరువవ్వడం బాధాకరం. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని కోరుతున్నాము.
ఈ కార్యక్రమం లో బీజేపీ పాల్వంచ పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్,గిరిజన మోర్చ జిల్లా కార్యదర్శి మాలోత్ ప్రశాంత్ నాయక్,గుండు రాజు,గొనె వెంకన్న,దయాకర్ రెడ్డి,వరక సత్యం,సంకినేని రుద్ర,దామెర్ల సంజయ్ లు పాల్గొన్నారు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గా గోవిందరావు..?

### మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడకు దక్కనున్న పదవి.

నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి :

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొడాలి గోవిందరావు ను అదిష్టానం నియమించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది.
మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన కొడాలి గోవిందరావు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రధాన అనుచరుడుగా ఉంటున్నారు.
గతంలో ఓ టీవీలో జర్నలిస్టుగా ఉద్యోగం చేస్తున్న సమయంలో మంత్రి శ్రీనివాసరెడ్డి రాజకీయ ఆరంగ్రేటం సమయంలో తనకున్న ఉద్యోగం ను వదిలేసి... పొంగులేటి వెంట నడిచారు. బీఆర్ఎస్ నుంచి మంత్రిలి శ్రీనివాసరెడ్డి బయటకు రాగానే.. ఆయన తో పాటు పార్టీ మారారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన పొంగులేటి ఆత్మీయ సమ్మేళనాలు విజయవంతం చేసేందుకు తన వంతుగా కృషి చేశారు. రాజకీయ వివాదరహితుడుగా, అన్ని వర్గాల వారిని కలుపుకుని ముందుకు సాగే వ్యక్తి గా పేరొందిన గోవిందరావు మండల



ప్రెసిడెంట్ ఎంపిక అధికార లాంచనమే అని తెలుస్తుంది. నేలకొండపల్లి మండలం లోని దాదాపు 15 ఏళ్ల గా కాంగ్రెస్ అధ్యక్షుడు పదవి ఖాళీగా ఉంది. కాగా తాజాగా పీసీసీ సూచనల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ని భర్తీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గోవిందరావు మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవీ తనకు ఇవ్వాలని పీసీసీ, డీసీసీ ని కలిసి వివరించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి కి ప్రధాన అనుచరుడు పార్టీ నిబద్ధత తో పని చేయటంతో ఆయన కమిటిమెంట్ ను అదిష్టానం గుర్తించినట్లు సమాచారం. ఈ మేరకు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ని గోవిందరావు కు కట్టబెట్టుందుకు దాదాపు ఖరారైన్నట్లు తెలుస్తుంది. ఈ సమాచారం మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సంతోషం ను వ్యక్తం చేస్తున్నారు. మరి కొద్ది రోజులలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు గా గోవిందరావు ను ప్రకటించనున్నట్లు సమాచారం.

## విజయవంతమైన కార్మికుల సమ్మె.

నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి :

కార్మికుల హక్కుల కోసం బుధవారం చేపట్టిన దేశ వ్యాప్త సమ్మె నేలకొండపల్లి మండలం లో విజయవంతమైంది. మండల కేంద్రంలో కార్మిక సంఘాల ప్రతినిధులు రాస్తారాకో నిర్వహించారు. బీఆర్ఎస్ కార్మిక విభాగం జిల్లా నాయకులు కాసాని నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద సమ్మె ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....కేంద్రం కార్మికుల హక్కులను



కాలరాస్తుందని పేర్కొన్నారు. కేంద్రం తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన తప్పదని హెచ్చరించారు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## 46 డివిజన్లో సీసీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఖమ్మం నగర పునుకొల్లు నీరజ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 46వ డివిజన్ లో
సుమారు 11 లక్షల రూపాయల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించబోవు మురికి కాలువ పనులను ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని కి అందించడమే తుమ్మల ధ్యేయం అని అన్నారు. స్థానిక జూబ్లీ పుర సారథి నగర్ ప్రాంతాల్లో అవసరమైన చోట్ల మురికి కాలువల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేయడం జరిగిందని,కావున ప్రజల సహకరించాలని కోరారు. అభివృద్ధి విషయంలో మంత్రి వర్యులు తుమ్మల రాజీ పడరని తెలియజేశారు. ప్రభుత్వ పథకాల అమలులో అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని అన్నారు. స్థానిక కార్పొరేటర్ కన్నం వైష్ణవి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి మురికి కాల్వల నిర్మాణానికి మరియు సిసి రోడ్ల నిర్మాణానికి సహకరిస్తున్న మంత్రి తుమ్మల,మేయర్, కమిషనర్ కి మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు



తలెత్తకుండా పనులు జరపాలని కోరారు. మున్ముందు కాలంలో డివిజన్ ను మరింత అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఈఈ కృష్ణలాల్ , డీఈ శ్రీనివాస్, ఏఈ వరుణ్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్, మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, కాటం కొమురయ్య, దయ్యాల నాగేశ్వరరావు , కాటం యాదయ్య, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్,మంగ యాదయ్య, ఎమ్మే రామకృష్ణ, తుపాకుల మధు,మరాటి బీరేష్ , దోమల నాగేశ్వరావు, సెల్వం జ్ఞానేశ్వర్,భైరోజు సంతోష్, చేతి శ్రీనివాస్,నరసింహారావు, కొక్కిరేణి వెంకటేశ్వర్లు,సత్యనారాయణ,గంగయ్య, మీర్జా అజీజులా బెగ్,మొయిన్, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాధి దేవాలయం ఈవో పై దాడి సరికాదు.

### నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపిన అర్చకులు

నేలకొండపల్లి, జులై 9 ప్రజా జ్యోతి :

భద్రాచలం దేవస్థానం ఈవో పై దాడి చేయటం సరికాదని అర్చకుల సంఘం జిల్లా నాయకులు సౌమిత్రి రమేష్ పేర్కొన్నారు. దాడిని నిరసిస్తూ నేలకొండపల్లి మండల కేంద్రంలో అర్చకులు, సిబ్బంది పలు దేవాలయాల వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక భక్తరామదాసు ద్యాన మందిరం వద్ద రామదాసు విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దాడి చేయటం



పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దాడి చేసిన వారి పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కొడవటిగంటి శివయ్య, ముదుంబ రామానుజచార్యులు, హరి, సిబ్బంది ' కళ్యాణి, పల్లపు శ్రీను, పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విజయవంతం.

### సమరశీల పోరాటాలే శరణ్యం

టేకులపల్లి,జూలై09,ప్రజాజ్యోతి:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక ఉద్యోగ రైతాంగ సంఘాలు ఇచ్చిన సమ్మె బుధవారం టేకులపల్లి మండలంలో విజయవంతంగా నిర్వహించామని జేఏసి నాయకులు తెలిపారు. ఈ సమ్మె సందర్భంగా టేకులపల్లి లో గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బోడు రోడ్డు సెంటర్ వరకు




జేఏసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం నిర్వహించారు. ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి .ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ తీసుకువచ్చిన నాలుగు కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గం సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రైతాంగం తమ రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలను వ్యతిరేకంగా ఐక్యంగా ఉ ద్యమించి చట్టాలను వెనక్కి కొట్ట గలిగారని అదే స్ఫూర్తితో కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా కార్మిక వ్యతిరేక నాలుగు కోడులను వెనక్కి కొట్టగలమని ఆశాభావం వ్యక్తం చేశారు దేశంలో కార్మిక వర్గం సంగటితం కావలసిన అవశ్యకతను గుర్తు చేశారు. ఈరోజు దేశవ్యాప్త సమ్మెలో సుమారు 25 కోట్ల మంది సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం సమ్మెలో పాల్గొన్నారని వారు అన్నారు టేకులపల్లి మండలంలో ఓబి ,అంగన్వాడి, ఆశ,హమాలి, భవన నిర్మాణం, గ్రామపంచాయతీ తదితర అసంఘటిత సంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్యా హర్యా, గుగులోతు రామచంద్ , ఐఎఫ్టియు నెల్లూరి నాగేశ్వరరావు, సిఐటియు వజ్జ సురేష్, ఐఎఫ్టియు గ్రామపంచాయతీ మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు బిచ్చు ,ఈసం మహేష్, ఏఐటీయూసీ నాయకులు అయితా శ్రీరాములు, ,రాయల ఇందిరా, గుగులోతు శ్రీను,ఏజ్జు భాస్కర్, సిఐటియు నాయకులు కడుదుల వీరన్న, శకుంతల, సిపిఎం నాయకులు ఈసం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్వీ వేణుగోపాలచారి

టేకులపల్లి,జూలై 09, ప్రజాజ్యోతి:

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కారమే ప్రధాన లక్ష్యమని సీజీఆర్ఎఫ్ (టీజీఎన్పీడీసీఎల్ వరంగల్) చైర్మన్ ఎన్వీ



వేణు గోపాలచారి అన్నారు. బుధవారం టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. గుర్తించిన సమస్యలను పరిష్కరిస్తామని, వినియోగదారులకు ఎలాంటి సమస్య ఉన్నా వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చాని సూచించారు. టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి సబ్ స్టేషన్ పరిధిలో పలు సమస్యలపై రైతులు వినతులు అందజేశారు. దీనిపై సీజీఆర్ఎఫ్ స్పందించి అధికారులు సత్వర పరిష్కారించాలని ఆదేశించారు. భద్రాది కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలోని మాదారం పంచాయతీలోని వేముల కృష్ణమూర్తి ఎప్రిల్ 2024లో విద్యుత్ షాక్తో తన గేదా, దూడ మృతి చెందాగ 80 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్ (టీజీఎన్పీడీసీఎల్ వరంగల్) మెంబర్ (టక్నికల్) కే రమేష్, మెంబర్ ఫైనాన్స్ యన్ దేవేందర్, ఇండిపెండెట్ మెంబర్ ఎం రామారావు, భద్రాద్రి కొత్తగూడెం విద్యుత్ శాఖ ఎస్ఈ జీ మహేందర్, డీఈ రంగాస్వామీ, ఏడీ హేమంచంద్ర, ఏఈ టేకులపల్లి హట్కర్ దేవా, బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య, ఏఈ లక్ష్మీదేవిపల్లి, రఘురామయ్య టేకులపల్లి, బొమ్మనపల్లి, లక్ష్మిదేవిపల్లి విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు వద్దే వద్దు...బైపాస్ రోడ్డే ముద్దు

## ఫోర్ వే లైన్ సర్వే పనులను అడ్డుకున్న గ్రామస్తులు

## సుందరగిరిలో గ్రామస్తుల రాస్తారోకో... పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు

చిగురుమామిడి జూలై 09(ప్రజా జ్యోతి) గ్రామంలో నుండి నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపట్టవద్దని,బైపాస్ మీదుగా ఫోర్ వే లైన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో కరీంనగర్ టు హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు.కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారిని గ్రామంలో నుండి వెయ్యవద్దని పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇండ్ల వద్దకు వచ్చి సర్వే చేయడం, మార్కింగ్ ఇవ్వడంతో ప్రజలు భయాందోళన గురయ్యారన్నారు.రోడ్డు వెడల్పు వద్దే వద్దు,బైపాస్ రోడ్డే ముద్దు అంటూ నినాదాలు చేశారు.రోడ్డు సెంటర్ నుండి 50ఫీట్లు తీయడంతో చాలామంది పెద్ద ఎత్తున నష్టపోతారని,నాలుగు లైన్ల రహదారి వేస్తే నిర్మాణంలో తమ ఇండ్లు కోల్పోతమని ఆవేదన వ్యక్తం చేశారు.కాయ కష్టం చేసి భూములు అమ్ముకొని లక్షలాది రూపాయలు వెచ్చించి ఇళ్ల స్థలాలు కొనుక్కొని నిర్మించుకున్నామని కన్నీరు మున్నీరయ్యారు.గ్రామ శివారు నుండి బైపాస్ రోడ్డుతో నాలుగు లైన్ల రహదారి వెయ్యాలని అధికారులను, రాష్ట్ర మంత్రిని పలువురు కోరారు.పోలీసులు వచ్చి నచ్చచెప్పిన వినకుండా గ్రామస్తులు నిరసన కొనసాగించడంతో గంటన్నర సేపు వాహనాల రాక పోకలకు తీవ్ర అంతతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తహసిల్దార్,ఆర్డీవో వచ్చి హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామంటూ రోడ్డుపై నినాదాలు చేస్తూ బైఠాయించారు.సమాచారం తెలుసుకున్న హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎస్సై సాయి కృష్ణ,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్ వచ్చి నచ్చ చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,బాకం సంపత్,రామోజు కృష్ణమాచారి,తాళ్లపల్లి సంపత్ గౌడ్,బొగ్గుల సంతోష్,కంది శ్రీనివాస్,తాళ్లపల్లి చిన్న చంద్రయ్య,పైడిపల్లి అంజయ్య,కక్కెర్ల వెంకటేష్,మొలుగురి రమేష్,ఎనగందుల రాజు,బొల్లబత్తిని రవీందర్, గందె వెంకటేష్,బుర్ర రాజయ్య, కక్కెర్ల అశోక్, వంతడుపుల బాలయ్య, శ్రీమూర్తి వెంకట ముత్యం,కక్కర్ల రాజయ్య,కందుకూరి శ్రీనివాస్, కక్కెర్ల బాలయ్య,కక్కర్ల శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు. సుందరగిరి గ్రామంలో నుండి ఫోర్ వే లైన్ వేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలను చేస్తామని పలువురు గ్రామస్తులు హెచ్చరించారు.



# కొంగలి శ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ

జడ్చర్ల జూలై 9 ప్రజా జ్యోతి

జడ్చర్ల మండలం గోలపల్లి గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో కొంగలి శ్రీకాంత్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దాదాపు 40 మంది





చిన్నారులకు నోట్ బుక్కులు పెన్నులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్ పాల్గొని చిన్నారులకు నోట్ బుక్స్ మరియు పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేష్ ఉపాధ్యాయులు పాండు రంగాచారి,కొండెడు మాజీ ఉప సర్పంచ్ తిరుపతి ముదిరాజు అడ్వకేట్ కౌసర్ గ్రామ నాయకులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీను నర్సింలు, దశరథ్ నాయక్, హాతిరాం నాయక్ రాజేంద్ర గౌడ్ మరియు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మకమైన కృష్ణ దేవరావు భవనాని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది

**- వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి**

వనపర్తి ప్రతినిధి, జులై 8 (ప్రజా జ్యోతి):

వనపర్తి పట్టణంలోని చారిత్రాత్మకమైన కృష్ణ దేవరావు భవనానికి మరమ్మతులు చేయించి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అన్నారు. బుధవారం





పట్టణంలోని కృష్ణ దేవరావు భవనం, కె.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించారు. చారిత్రాత్మక కట్టడాన్ని పరిశీలించిన కలెక్టర్ చాలా అద్భుతంగా ఉందని, నిర్మాణంలో వాడిన కట్టెలు, టైల్స్, రాజ భవన నిర్మాణాన్ని చూసి ఆశ్చర్యచకితులయ్యారు. ఇంత మంచి చారిత్రాత్మక కట్టడాన్ని భవిష్యత్తు తరాల కొరకు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవనం మొత్తం శుభ్రం చేయకుండా నిర్వహణ గాలికి వదిలేయడం సరికాదని, మొత్తం భవనం శుభ్రం చేయించాలని పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. రాజావారి భవనం ప్రాశస్త్యంతో పాటు పాలిటెక్నిక్ కళాశాల లైబ్రరీ, తరగతి గదులు, మెట్ల బావిని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, భవన ట్రస్ట్ మేనేజర్, గంధం నాగరాజు కలెక్టర్ ను చూపించి వివరించారు. 1885లో నిర్మించిన ఈ భవనాన్ని రాజా రామేశ్వర రావు 1959లో అప్పటి భారత ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చేతుల మీదుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు ఇచ్చి ప్రారంభోత్సవం చేశారని కలెక్టర్ కు వివరించారు.

# లాటరీ ప్రక్రియ ద్వారా సీట్ల కేటాయింపు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ( ప్రజాజ్యోతి) 09 జూలై :

మెదక్ జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ పథకం నందు మిగిలి ఉన్న సీట్లకు లాటరీ ప్రక్రియ ద్వారా



కేటాయింపు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ హాలులో తెలంగాణా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబల్ స్కీం నందు మిగిలిపోయిన సీట్స్ కొరకు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై లాటరీ ప్రక్రియను నిర్వహించి 1వ, తరగతి నందు 03 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు 5వ, తరగతి నందు 03 మంది విద్యార్థిని విద్యార్థులు మొత్తం 06 సీట్స్ లకు లక్కి డీప్ ద్వారా ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, సంబంధిత విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణ అంకితభావంతో నిజాయితీగా విధులు నిర్వహించాలి

**- జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎస్సైలు**

**- నూతనంగా బాధ్యతలు చేపట్టిన శిక్షణ ఎస్సైలకు ఎస్పీ అభినందన**

వనపర్తి ప్రతినిధి, జులై 8 (ప్రజా జ్యోతి): శాంతి భద్రతలకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తూ నూతన చట్టాల గురించి ప్రజలకు





అవగాహన కల్పించాలని, పోలీస్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకొని ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా పరిధిలోని శిక్షణ ఎస్సైలుగా శిక్షణ పొంది మొదటి సారి పోలీస్టేషన్ ఎస్సైలుగా బాధ్యతలు తీసుకున్న ఆరుగురు ఎస్సైలు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం మొదటిసారి పోలీస్టేషన్ కు వెళ్లి ఎస్సైలుగా పదవి బాధ్యతలు చేపట్టినందున ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. మొదటి పోస్టింగ్ జీవితంలో ఎవ్వరు కూడా ఎప్పుడూ దీనిని మరువలేరు, ఎక్కడికి వెళ్లినా మొదటి పోస్టింగ్ లో నిర్వహించిన విధులు జీవితాంతం గుర్తుంటాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అంకిత భావం నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సంఘటన స్థలానికి వెళ్లాలని సూచించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలని తెలిపారు.

ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు, వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డీసీఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతరావుపల్లిలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు

గజ్వేల్ జూలై 9 ప్రజా జ్యోతి

మహిళలు సంఘటితమై ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్,ప్రభుత్వ పిలుపు మేరకు గజ్వేల్



మండలం అనంతరావు పల్లిలో గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో మహిళ శక్తి సంబరాలను బుధవారం గ్రామ మహిళా సమైఖ్య భవనం వద్ద తోరణాలు కట్టి భవనం ముందు మహిళా సభ్యురాలు ముగ్గులు వేసి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీ జ్యోతి, సి ఏ హేమలత గ్రామైఖ్య సంఘ అధ్యక్షురాలు దాసరి లలిత లు మాట్లాడుతూ మహిళా శక్తి పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం అందజేసె వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పూరోగాభివృద్ధి చెందలన్నారు. మహిళల అభివృద్ధికి వడ్డీలేని రుణాల తో పాటు , భీమా సౌకర్యం,బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసి జీవనోపాదులు కల్పిస్తున్న విధానంపై,స్కూల్ డ్రెస్ లను ఎస్ ఎచ్ జీ మహిళలతో కుట్టించుకుంటున్న అంశాలపై మహిళా శక్తి సంబారాలలో చర్చించరన్నారు.ఈ కార్యక్రమంలో స్రవంతి,లావణ్య,మల్లేశ్వరి, శిరీష ,లక్ష్మీ మహిళా సంఘ సభ్యురాళ్ళు పాల్గొన్నారు.


# వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

## - నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న ఫిల్డ్ అసిస్టెంట్ లు

## - కుటుంబ భారం అవుతుందని ఆవేదన

రాయపోల్ జూలై 9 ప్రజా జ్యోతి


నాలుగు నెలల అవుతున్న వేతనాలు రాక కుటుంబ పోషణ భారం అవుతుందని పిల్లల చదువులకు చాలా కష్టం అవుతుందని ఉపాధి హామీ రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు గజిబిన్ కర్ శ్రీనివాస్ అన్నారు. పని చేస్తూ పస్తులుండే పరిస్థితి ఏర్పడింది ఇప్పటికే అప్పులు అయ్యాయి సొంత డబ్బులు పెట్టుకుని వన మహోత్సవం కార్యక్రమం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందిఇదీ ఒక ఫిల్డ్ అసిస్టెంట్ బాధ కాదు రాష్ట్రంలోని 7600 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉండగా సిద్దిపేట జిల్లాలో 340మంది ఫిల్డ్ అసిస్టెంట్ ల కు మూడు నాలుగు నెలల నుండి జీతాలు రాక ఫీల్డ్ అసిస్టెంట్లు అనేక బాధలు పడుతున్నారు సిద్దిపేట జిల్లాలో ఉపాధి హామీ పనిలో ఫిల్డ్ అసిస్టెంట్ లుగా మొత్తం 340 మంది పని చేస్తున్నారు. ఉపాధి హామీ ద్వారా గ్రామాల్లో వివిధ రకాల పనులు దగ్గరుండి చేయిస్తున్నారు. గత ఎండాకాలంలో గ్రామాల్లో చెరువు పూడికతీత పనులు, భూమి చదును, వ్యవసాయ పొలాలకు దారుల పనులతో పాటు చాలా రకాల పనులు చేయించారు. అలాగే కులీల సంఖ్య పెంచాలని జిల్లా అధికారులు అదేశాలు జారీ చేయడం వల్ల దగ్గరుండి కూలీల సంఖ్య పెంచి పనులు చేయించారు. అలాగే ప్రతి



కూలీ హాజరు అన్ లైన్ చేసారు. ప్రస్తుతం వన మహోత్సవం కార్యక్రమం ప్రారంభానికి సిద్దంగా గ్రామాల్లో మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులు కొనసాగుతున్నాయి. కాగా నాలుగు నెలల నుండి వేతనాలు రాక ఎఫ్ ఏలు పలు ఇబ్బందులు పడుతున్నారు. మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం క్షేత్ర సహాయకులకు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్న వారికి సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరు ఉపాధి పని జరిగే ప్రదేశాల్లో అక్రమాలకు తావివ్వకుండా పారదర్శకంగా పనులు నిర్వహించేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తారు. కూలీలతో సమానంగా ఎండలో పనిచేస్తున్న సకాలంలో వేతనాలు అందడం లేదని ఆవేదన చెందుతున్నారు. పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### ఉద్యోగ భద్రత లేదు...

18 ఏళ్ల నుండి పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కూడా లేదని ఫీల్డ్ అసిస్టెంట్లు వాపోతున్నారు. సకాలంలో



జిల్లా ఉన్నత అధికారులకు మండల ఏపీవో సాంకేతిక నాయకులకు క్షేత్ర సహాయకులు ఫిల్డ్ అసిస్టెంట్ లు వివిధ హోదాలో పనిచేస్తున్న సిబ్బంది కి మొర పెట్టుకున్న ఫలితం లేదు. అంతేకాకుండా ధర్నాలు రాస్తారోకోలు చేసిన ప్రభుత్వానికి పట్టడం లేదని వాపోతున్నారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి కూలీలకు కూడా ప్రతి వారం వారం డబ్బులు ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ 8 వారాల నుంచి 14 వారాల డబ్బులు కూలీలకు రావాల్సి ఉందని, తమకు వేతనాలు ఆలస్యం అవుతుండడంతో కుటుంబ పోషణ ఎలా పోషించుకోవా ఆందోళన చెందుతున్నారు.

**వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు అందించాలి**

**- ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజిబిన్ కర్ శ్రీనివాస్**

నాలుగు నెలల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు రాక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ పోషణ కోసం పిల్లల చదువు కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేస్తున్నప్పటికీ పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. ఉన్నత అధికారులు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే అందించాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ వెంటనే అందించాలని అన్నారు

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industri
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967